
మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 23 | కర్నూలు | శనివారం 15 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

**ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు**
**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**
**అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది**
**ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ**



వాషింగ్టన్,ఫిబ్రవరి14(శ్రీచక్ర) అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి (మిగతా 8లో)

# రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

**ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం**
**పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**



అమరావతి,ఫిబ్రవరి14(శ్రీచక్ర) : నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.


# విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపైనే దృష్టి

**ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు**
**మరోమారు స్పష్టం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ**



ఒంగోలు,ఫిబ్రవరి14(శ్రీచక్ర) విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మరోమారు స్పష్టం చేశారు. దీనిని పునరుద్ధరించేందుకే నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. గత వైకాపా ప్రభుత్వం సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ క్రమంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇకపై ప్లాంట్ ప్రైవేటీకరణ అన్నది ఉండదని అన్నారు.

# రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు



(శ్రీచక్ర) ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందని మున్సిపల్, పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపం చంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాల్సి ఉందన్నారు. అమరావతి, ఫిబ్రవరి 14: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఎలివేట్ చేయడానికి అవసరమైన బ్రాండ్ అంబాసిడర్లను వివిధ దశల్లో నియమించాలని నిర్ణయించినట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్లను ఎంగేజ్ చేసుకొనేందుకు సంబంధించిన నియమ నిబంధనలను ఆయన అమరావతిలో విడుదల చేశారు. అందుకు సంబంధించిన జీవో 107ను జారీ చేశారు. అనంతరం ఏపి మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాలని చెప్పారు. ఇక అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నామినేషన్లను సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం కార్యాలయం ద్వారా ఎంపిక జరుగుతోందని వివరించారు. అయితే అమరావతికి అంబాసిడర్‌గా ఎంపికైన వారికి ఏడాది పాటు టర్మ్‌గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా.. ఏపీసీఆర్డీఏ, అమరావతిల ఇమేజ్‌ను పెంచేలా బ్రాండ్ అంబాసిడర్ల పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు.

# నూతన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నియామకం..

**17న సెలక్షన్ కమిటీ భేటీ..!**

న్యూఢిల్లీ: (శ్రీచక్ర) నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ ను నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సీఈసీని ఖరారు చేయనుంది. ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలెక్షన్ కమిటీలో



ప్రధానితోపాటు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ కొత్త సీఈసీ పేరును ఖరారు చేయనుంది. సీఈసీ హోదాలో రాజీవ్ కుమార్ చివరగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రపతి ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలు కూడా రాజీవ్ కుమార్ నేతృత్వంలోనే జరిగాయి. కొత్తగా ఎంపికయ్యే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఏడాది చివరన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా త్వరలో అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ కూడా మొదలు కానుంది. రాజీవ్ కుమార్ 2022 మే నెలలో సీఈసీగా ఎంపికయ్యారు.

# చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందే

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రుల వ్యాఖ్య**

అమరావతి,ఫిబ్రవరి14 (శ్రీచక్ర) : చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత, హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తూన్న భవనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భవనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంబంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్దాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు. అందుకు అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. అన్ని ఆధారాలు ఉన్నాకే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్‌ఓ బ్యాగ్ మిస్ అవ్వడం దురదృష్టకరమని, నిర్లక్ష్యం వల్లనే బ్యాగ్ పోయిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ఎంక్వయిరీ జరుగుతుందని స్పష్టం చేశారు.

# 19 లేదా 20న ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఈ నెల 19న లేదా 20న ఉంటుందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) వర్గాలు సూచించాయి. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు క్రితం వారం విడుదలైన విషయం విదితమే. బిజెపి గెలిచినా ముఖ్యమంత్రి ఎవరు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఫ్రాన్స్, అమెరికా దేశాల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోడీ భారత్‌కు తిరుగు పయనం



అయ్యారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో (17, 18 తేదీల్లో) బిజెపి శాసనసభ పక్షం సభ్యులు సమావేశం కానున్నారని తెలుస్తోంది. ఈ భేటీకి ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పలువురు కీలక నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం అనంతరం కొత్త ముఖ్యమంత్రి ఎవరు అనేది స్పష్టం కానున్నది. 15 మందితోస్వల్ప జాబితాఎన్నికల్లో గెలిచిన 48 మంది ఎంఎల్‌ఎలలో 15 మందితో బిజెపి అధిష్ఠానం ఒక జాబితా రూపొందించింది. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, స్పీకర్, క్యాబినెట్ స్థానాలకు పార్టీ ఎంపిక చేయనున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో అర్వింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ, సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్ గుప్తా, ఆశిష్ సూద్, పవన్ వర్మ వంటి పలువురు నేతల పేర్లు వినిపిస్తున్నాయి.

# సంపాదకీయం

## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేడకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటు న్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# మెడికల్ ఎథిక్స్‌పై కొత్తగా వైద్యరంగంలోకి ప్రవేశించబోయే వైద్యులకు అవగాహన కార్యక్రమం



"*మెడికల్ఎథిక్స్‌పై కొత్తగావైద్యరంగంలోకిప్రవేశించబోయేవైద్యులకుఅవగాహనకార్యక్రమం**"




కర్నూలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర): ప్రతి వైద్యుడు రోగులు ఎడల మానవత్వంతో వ్యవహరించాలని వైద్య వృత్తిలో క్యారెక్టర్ కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ల కి ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమములో కార్డియోథొరాసిక్ విభాగాధిపతి డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వైద్య వృత్తిలో ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి వైద్యుడు ఏపీ మెడికల్ కౌన్సిల్లో సభ్యులు గా రిజిస్ట్రేషన్ విధిగా చేసుకోవాలని ప్రాక్టీస్ చేసే ప్రతి వైద్యుడు తన రిజిస్టర్ నంబర్, యన్ ఎం సి గుర్తింపు గల డిగ్రీ లను మాత్రమే బోర్డు పైన ప్రిస్క్రిప్షన్ పాడ్ పైన చూపాలని, తన ప్రిస్క్రిప్షన్లో మందు యొక్క జెవరిక్ పేరును రాయాలని కంపెనీ పేరు కాదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ రోగైనా తన వద్దకు వస్తే విధిగా వారికి సేవ చేయాలని తన విభాగం కాదని వెనక్కి పంపి రాదని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స చేసిన తరువాతనే నిర్దేశిత విభాగానికి పంపాలని తెలిపారు. ప్రతి వైద్యుడు వైద్య సేవలు రికార్డును కనీసం మూడు సంవత్సరాలు మెయింటైన్ చేయాలని రోగికి తన వైద్య సేవల రికార్డును పొందే హక్కు ఉంటుందని రోగి అడిగిన 72 గంటల లోపుల అతని రికార్డు తనకు ఇవ్వాల్సివుంటుంది అన్నారు. ప్రజలు వైద్యులను దేవుడిగా భావించి గౌరవిస్తారు.. ఆ యొక్క గౌరవాన్ని మనం నిలబెట్టుకోవాలని, సేవా దృక్పథంతో మనం ముందుకు వెళితే మనకు సమాజంలో గౌరవము డబ్బు అదంతా కదే వస్తాయని, మనం గొప్ప చదువులు చదువుకున్నాము అనే అహంకారంతో కాకుండా మనం వాళ్లకు సేవకులుగా పనిచేస్తున్నాము అని మనం భావించినప్పుడు మనకు తప్పకుండా కావలసిన గౌరవం సమాజం మనకు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు విలువలతో కూడిన వైద్యం చేయాలని రోగులు ఎడల గౌరవభావం కలిగి ఉండాలని అన్నారు. రోగులకు అందించిన వైద్య సేవలు విషయంలో ప్రతి సేవలు రికార్డు చేయడం ఎంతో అవసరమని అది అత్యవసర సమయాల్లో వైద్యులకి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యులు రోగికి సేవలు అందించే విషయం ప్రతిదీ తెలియచేయాలని అది వారి హక్కు అని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగి బంధువులకు వాస్తవ విషయాలు తెలియజేయాలని వారి అనుమతితోనే తదుపరి చర్యలకు ముందుకు వెళ్లాలన్నారు. వైద్య సేవలో విలువలు చాలా ముఖ్యమని ప్రతి వైద్యుడు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ హరి చరణ్ హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### భక్తులను ఆకట్టుకున్న హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు







ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,14 (శ్రీ చక్ర): భవ సాగరాన్ని దాటించేది భగవంతుడి నామమేనని, భగవంతుడు - భగవన్నామం వేరు కాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల,తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం, మిలిటరీ కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం నందు గల గత నాలుగు రోజులుగాజరుగుతున్నధార్మిక,ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన, పంచామృత అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై గీతా ప్రచారకులు యం.నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ, కమిటీ సభ్యులు బోడ గోవిందు, యు.టి. వి. రామన్న, ఆలయ అర్చకులు జి.పి. గోపాల్ స్వామి, భజన మండలి అధ్యక్షులు గోరంట్ల పాండు, హార్మోనిష్టు రామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఆర్. సత్యనారాయణ రెడ్డి, జిల్లా గోరక్షా సంయోజక్ శ్రీరాములు యాదవ్, సత్సంగ ప్రముఖ్ దమాం జగదీశ్, మహిళా ప్రముఖ్ తులశమ్మ, ధర్మ రక్షక్ వి.మహేశ్, గురురాజు, యం.నాగరాజు, బోడ అన్నపూర్ణమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి, శారద, గీతా, ఉషారాణి, కె.శేఖర్, తిరుమలమ్మ, లక్ష్మీతో పాటు ఈ విశేషాలను తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిజాయితీ, నిరాడంబరత్వానీ, విలువలకు మారుపేరైన మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య

**శ్రీ దామోదరం సంజీవయ్య 105 వ జయంతి నివాళులర్పించిన ...**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, ఫిబ్రవరి 14(శ్రీచక్ర): నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య గారు అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహనీయుడి చిత్రపటానికి జిల్లా ఎస్పీ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య గారి జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను స్థాపించారన్నారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి జీవోను అమలు చేయాలి

**కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెట్టాలి**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రెడ్డి సంఘం నేతల వినతి**



విజయవాడ, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఈ నెల 22న రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తమరు ఉ ా,ఔ.. 83 ఆంఇఆ 19/ 2/ 2019 న ఊ విడు దల చేసి నిధులు కేటాయించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సొంత జిల్లా అయినటువంటి కర్నూలు జిల్లాకు రూ. లక్షలు మిగతా జిల్లాలకు లక్ష రూపాయలు చొప్పున నిధులు విడుదల చేసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘనమైన నివాళులర్పించి దేశభక్తిని చాటుకున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు. ఆ తర్వాత వచ్చినటువంటి వైసిపి ప్రభుత్వం ఊ.ఔ 83 సరిగా అమలు చేయకుండా నిధులు విడుదల చేయకుండా స్వాతంత్ర సమరయోధున్ని ఘోరంగా అవమానపరిచి దేశభక్తులను, ముఖ్యంగా రెడ్డి జాతిని అవమానించారు. కర్నూలు విమానాశ్రయ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో గత ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును విమానాశ్రయానికి పెడతామని ప్రకటించి తర్వాత విస్మరించి స్వాతంత్ర సమరయోధున్ని ఘోరంగా అవమానించి దేశభక్తుల, రెడ్డి జాతి మనోభావాలను దెబ్బతీశారు. కావున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమరు ఇచ్చినటువంటి ఊ.ఔ 83 ను ఇంప్లిమెంట్ చేసి నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారికంగా నిర్వహించే విధంగా ఆదేశాలు ఇచ్చి ఆ కార్యక్రమానికి కుల మతాలకతీతంగా దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న సామాజిక , ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవ సంస్థల సంఘాల ప్రతినిధులను, స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలను, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం మరియు స్థానిక రెడ్డి సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి ఆ కార్యక్రమంలో పాల్గొనుటకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేయుచున్నాము. అలాగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును కర్నూలు విమానాశ్రయానికి నామకరణం చేయాలని దేశభక్తులం దరి తరపున మరియు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం తరపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని చేయుచున్నాము.ముఖ్యమంత్రిని కలసిన వారిలో బిర్రు ప్రతాప్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, తాడి భీమారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ద్వారంపూడి వేణుగోపాల కృష్ణా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తూముకుంట ప్రతాప్ రెడ్డిసంఘటన కార్యదర్శి, గుంటక సుబ్బా రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఉన్నారు.

# రష్యా డ్రోన్ దాడిలో చెర్నోబిల్ అణు రియాక్టర్ ధ్వంసం : ఉక్రెయిన్

కీవ్: చెర్నోబిల్ అణు విద్యుత్తు కేంద్రం రియాక్టర్‌ను రష్యా డ్రోన్ ఢీకొట్టింది. దీంతో రియాక్టర్ షీల్డ్ ధ్వంసమైంది. రష్యాకు చెందిన డ్రోన్ ఈ దాడి చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోల్డోమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. రియాక్టర్‌లోని నాలుగవ పవర్ యూనిట్‌ను డ్రోన్ ఢీకొట్టింది. ఆ తాకిడితో అక్కడ మంటలు వ్యాపించాయి. అయితే ఆ మంటల్ని ఆర్పేశారు. శుక్రవారం ఉదయం మాత్రం ప్లాంట్ వద్ద రేడియేషన్ లెవల్స్ పెరగలేదని జెలెన్‌స్కీ తెలిపారు.పేలుడు జరిగిన కొన్ని క్షణాల్లోనే భద్రతా సిబ్బంది, వాహనాలు ఆ ప్రాంతానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. ఎటువంటి ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. చెర్నోబిల్ న్యూక్లియర్ రియాక్టర్ లోపల, బయట రేడియేషన్ లెవల్స్ నార్మల్‌గా ఉన్నట్లు ఐఏఈఏ సంస్థ తెలిపింది.డ్రోన్ అటాక్ ఘటన తర్వాత అటామిక్ ఏజెన్సీ అప్రమత్తంగా ఉన్నది. ఎటవంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం లేదని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రఫేల్ మారియానో గ్రోసీ తెలిపారు.

# వి ఎస్ ఎం లో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన

**ఘనంగా 36 వ రహదారి భద్రత మాసోత్సవలు**
**వాహనదారులు రోడ్ సేఫ్టీ పట్ల శ్రద్ధ వహించాలి**
**వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి**
**:డి టి .ఓ శ్రీనివాసు.**







రామచంద్రపురం, ఫిబ్రవరి 14 (శ్రీ చక్ర) వి.ఎస్.ఎం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం 36 వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో బాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి .శ్రీనివాసరావు, మోటర్ వెహికిల్ ఇనస్పెక్టర్ లక్ష్మి శ్రీదేవీ, రామచంద్రపురం డి.ఎస్.పి బి. రఘువీర్, ఎస్.ఐ నాగేశ్వరరావు వి.ఎస్.ఎమ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.బాలాజి, శ్రీ చైతన్య డ్రైవింగ్ స్కూల్ డైరెక్టర్ కె.ఎం. మోహన్ తదితరులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి .టి.ఓ శ్రీనివాసు మాట్లాడుతూ దేశంలోనే రహదారి ప్రమాదాల కు కారణం 97 శాతం మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు . వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, వాహనాలను వేగంగా నడపరాదని విద్యార్థులకు ఈసందర్భంగా సూచించారు. డి.ఎస్.పి రఘువీర్ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని అతి వేగం ప్రమాదమని సూచించారు ఎస్సై నాగేశ్వరరావు, ఎం.వి.ఐ లక్ష్మి శ్రీదేవి లు విద్యార్థులకు రహదారి భద్రత గురించి పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు .వీరితోపాటు వి.ఎస్.ఎం కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసంగంలో భాగంగా విద్యార్థులకు లంచ్ బాక్స్ తో పాటు హెల్మెట్ కూడా పేరెంట్స్ ఇచ్చి పంపిస్తే బాగుంటుంది అని తెలిపారు .రోడ్డు భద్రత కొరకు తమ పిల్లలు బాధ్యత కూడా పేరెంట్స్ చేపట్టాలని కోరారు.ప్రతి ఒక్క విద్యార్థికి లైసెన్సు ఉండాలని ఇంటిదగ్గర పేరెంట్స్ తో పాటు కాలేజీలో బాధ్యతగా విద్యార్థులకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చెబుతూ ఉండాలని డి.టి.ఓ శ్రీనివాస ప్రిన్సిపాల్ ను కోరారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ కు ఆర్ కొంతలపాడు జడ్పీ స్కూల్ విద్యార్థులు




కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 14 (శ్రీ చక్ర ) : రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలకు ఆర్ కొంతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన యేసు రాజు, ఆర్. మహేష్ జిల్లా జూనియర్ నెట్ బాల్ బాలుర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 15, 16 వ తేదీల్లో రావులపాలెంలో జరిగే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఆమె అభినందించారు. తమ పాఠశాలలో క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నామని విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల విద్యార్థులను ప్రోత్సాహిస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్ ను ఆమె అభినందించారు.

## దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం



కర్నూలు, ఫిబ్రవరి 14(శ్రీచక్ర): దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమైనవని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి.క్రిష్ణఅన్నారు. శుక్రవారందామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా, నగరపాలక కార్యాలయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేనేజర్ఎన్. చిన్నరాముడు,ఎస్ఈరాజశేఖర్, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, గణాంకాల అధికారి చుండి ప్రసాద్, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందవద్దు

### బర్డ్ ఫ్లూ వ్యాధి నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం... మంత్రి టి.జి భరత్




కర్నూలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర): బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపించిన విషయం తెలిసిన వెంటనే మంత్రి టి.జి భరత్ జిల్లా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడారు. ప్రస్తుతపరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధిని నివారించేందు కు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. బర్డ్ ఫ్లూతో చనిపోయినవాటిని సక్రమంగా పూడ్చిపెట్టాలన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వంజారీచేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని మంత్రి చెప్పారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. ఇక ప్రజలు సైతం బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య 104 జయంతి




మంత్రాలయం, ఫిబ్రవరి14(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హంపయ్య అధ్యక్షతన దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా చిత్ర పట్టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన నీతి నిజాయితీకి మారు పేరు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విఠోభరావు, ప్రసన్న కుమారి, వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా










కర్నూలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర): ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కీ.శే.దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ కూడలి వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారన్నారు.. సమాజానికి స్ఫూర్తిప్రదాత అయిన దామోదరం సంజీవయ్య గారు కర్నూలు జిల్లా, పెద్దపాడు గ్రామంలో 1921వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించడం జరిగిందన్నారు. కుల,మత,వర్గాలకు అతీతంగా దామోదరం సంజీవయ్య గారు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులు, మార్గదర్శి అని కలెక్టర్ పేర్కొన్నారు... దామోదరం సంజీవయ్య గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు.. వారు పుట్టిన 3 రోజులకే తండ్రిని కోల్పోయి మేనమామ దగ్గర ఉండి చదువుకున్నారని, అప్పట్లో ఎలాంటి వసతులు లేనప్పటికీ ఉన్నత విద్య అభ్యసించారని కలెక్టర్ పేర్కొన్నారు. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు మంత్రిగా, 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు మంత్రిగా ఉన్నారన్నారు. పెద్దపాడు గ్రామంలో జన్మించిన ఒక వ్యక్తి ఎంతో కష్టపడి చదివి రెండు సార్లు మంత్రి అయ్యారంటే, ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని,పేదవారికిసాయంచేసేస్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్మిక శాఖా మంత్రిగా పని చేసే సమయంలో బోనస్ లను ప్రకటించారని, వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టారని కలెక్టర్ తెలిపారు..వివిధ సంఘాలనాయకులుతన దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి సాధనకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి మన జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు. గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య గారు శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు పింఛన్లను కూడా అమలులోకి తీసుకొని వచ్చారని, భూమిలేని వారికి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు కేటాయించారన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉంటూ హైదరాబాదులో జీ ఎచ్ ఎంసీ కి, బీ ఎచ్ ఈ ఎల్ కంపెనీకి పునాదులు వేసింది కూడా దామోదర్ సంజీవయ్య గారే అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్నారు.. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు లకు పెద్దపీట వేస్తామని ఎంపీ పేర్కొన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు మన కర్నూలు జిల్లా వాసి అవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.. వారు నీతి, నిజాయితీకి మారు పేరు అన్నారు.. రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు , అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన మొదటి దళిత నాయకుడు అన్నారు.. అదే విధంగా కేంద్ర మంత్రి గా కూడా పని చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకొరకుఎంతో కష్టపడ్డారని,ఎన్నో చట్టాలను కూడా తీసుకొచ్చారన్నారు.. కార్మికుల కొరకు బోనస్ తీసుకొచ్చారని, నిరుపేద ప్రజలకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంచారని ఎమ్మెల్యే కొనియాడారు..ఇరిగేషన్కి సంబంధించి జిల్లాలో గాజులదిన్నె ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు దామోదరం సంజీవయ్య ప్రాజెక్టు గా పేరు పెట్టారన్నారు. ఆ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉందన్నారు.. వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా తీసుకొని వచ్చారన్నారు. అటువంటి మహానీయుడి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కీ.శే.దామోదరం సంజీవయ్య గారి అన్న కొడుకు దామోదరం రామకృష్ణ కి సన్మానం చేశారు.అదే విధంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు..అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలిదళితముఖ్యమంత్రి కీ.శే.దామోదరంసంజీవయ్య 104వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి సమర్పించి, అనంతరం కలెక్టరేట్ నుండి సి – క్యాంప్ మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు..కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల మహిళకు అరుదైన గుర్రపునాడా కిడ్నీ సమస్య

**విపరీతంగా వాచిపోయి, మెత్తబడిన ఒక మూత్రపిండం**
**రెండు కిడ్నీలు కలిసిపోవడంతో సమస్య తీవ్రతరం**
**అత్యాధునిక లాప్రోస్కొపిక్ సర్జరీతో తీసిన కర్నూలు కిమ్స్ వైద్యుల**




కర్నూలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర): సాధారణంగా మనందరికీ రెండు కిడ్నీలు వేర్వేరుగా ఉంటాయి. కానీ, అత్యంత అరుదుగా కొందరికి మాత్రం గుర్రపునాడా ఆకారంలో ఉండి, కింది భాగంలో ఆ రెండూ కలిసిపోయి ఉంటాయి. ప్రతి 400–600 మందిలో ఒకరికి మాత్రమే ఇలా ఉంటుంది. అలాంటి కిడ్నీలు బాగా పనిచేసినంత వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ, వాటిలో ఒకటి పాడైతేనే తీవ్ర సమస్య. అలాంటి అత్యంత అరుదైన కేసులో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి చెందిన యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ వై. మనోజ్కుమార్ సంక్లిష్టమైన శస్త్రచికిత్సను లాప్రోస్కొపిక్ పద్ధతిలో చేసి, బాధితురాలికి ఊరట కల్పించారు. అందుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. కర్నూలు నగరానికి చెందిన 50 ఏళ్ల లక్ష్మీదేవికి పుట్టుకతోనే కిడ్నీలు గుర్రపునాడా ఆకారంలో ఏర్పడ్డాయి. ఇంతకాలం వాటితో ఎలాంటి ఇబ్బంది రాలేదు. కానీ కొంతకాలంగా ఆమె తీవ్రమైన కడుపునొప్పి, మధ్యమధ్యలో జ్వరం లాంటి లక్షణాలతో బాధపడుతున్నారు. అప్పుడప్పుడు మూత్రవిసర్జన సమయంలో మంట కూడా పుడుతోంది. ఈ సమస్యలతో ఆమె కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. తగిన వైద్య పరీక్షలు చేసి చూడగా.. ఆమెకు ఉన్న గుర్రపునాడా కిడ్నీలలో కుడివైపుది బాగా వాచిపోయి, మెత్తబడిపోయి, పాడైపోయింది. కిడ్నీ సైజు బాగా పెరిగిపోవడం, దాంతోపాటు అది ఎడమవైపు దాంతో కలిసిపోవడం వల్ల శస్త్రచికిత్స బాగా కష్టంగా మారింది. మామూలుగా వేర్వేరు కిడ్నీల్లా ఉంటే.. రక్తసరఫరాను నిలిపివేసేందుకు క్లిప్ చేసి, అప్పుడు తీసేస్తాం. కానీ, ఇలాంటి కేసుల్లో రక్తనాళాలు కూడా కలిసిపోయి ఉంటాయి. ఏవి ఎందులోకి వెళ్తున్నాయో తెలియదు. అంతేకాక.. పాడైన కిడ్నీ తీసేటప్పుడు బాగున్న కిడ్నీకి గాయం కాకుండా చూసుకోవాలి. ఇలాంటి కేసులకు ఓపెన్ శస్త్రచికిత్సలే కష్టం. కానీ, రోగి వయసు దృష్ట్యా, లోపల ఉన్న పరిస్థితుల దృష్ట్యా లాప్రోస్కొపిక్ పద్ధతిలో చేయాలని నిర్ణయించాం. అత్యంత జాగ్రత్తగా చూసి.. రక్తసరఫరా నిలిపివేశాం. అలాంటప్పుడు బాగున్న ఎడమ కిడ్నీకి సరఫరా నిలిచిపోతే అదీ పాడైపోతుంది. అలా జరగకుండా చూసుకుంటూ, అత్యాధునిక లాప్రోస్కొపిక్ పరికరాలతో పాడైన కిడ్నీని జాగ్రత్తగా తొలగించాం. దీనికి దాదాపు రెండున్నర గంటలకు పైగా సమయం పట్టింది. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం, అలాగే రక్తస్రావం కూడా వీలైనంత తక్కువగానే ఉండడంతో రోగి చాలా త్వరగా కోలుకున్నారు. శస్త్రచికిత్స తర్వాత కూడా అంతా బాగుండడం, మూత్రవిసర్జన సాధారణం కావడంతో రోగిని నాలుగు రోజుల తర్వాత డిశ్చార్జి చేశాం. ఇలాంటి సంక్లిష్టమైన యూరాలజీ సమస్యలలో లాప్రోస్కొపిక్ పద్ధతి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. దీనివల్ల రోగికి శస్త్రచికిత్స తర్వాత నొప్పి చాలా తక్కువగా ఉంటుంది, త్వరగా కోలుకుంటారు. అత్యాధునిక యూరాలజీ సంరక్షణలో కర్నూలు కిమ్స్ ఆస్పత్రి ఎప్పటికప్పుడు సరికొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది అని డాక్టర్ వివరించారు.

# ప్రజల భద్రతకు భరోసా

**దొంగల ఆటకట్టించేందుకు ...ఆధునిక సాంకేతికతో పోలీసింగ్**
**విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత**
**నేర నివారణే పోలీసుల ప్రథమ కర్తవ్యం**
**నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వంగా సేకరిస్తాం**
**డిజిటల్ వేలిముద్రలతో నిందితులను సులభంగా కనిపెట్టేస్తాం**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర): సీఐడీలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి వచ్చిన 5 ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్స్ ను, 8 మొబైల్ సెక్యూరిటి చెక్ డివైజ్ పరికరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ సంధర్భంగా పలు పోలీసు స్టేషన్ పోలీసు అధికారులకు , సిబ్బందికి వాటి వినియోగం పై ఫింగర్ ప్రింట్ పోలీసు అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ పరికరాల వినియోగం పై అవగాహన కల్పించి అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దొంగల ఆటకట్టించేందుకు , నేరాల కట్టడికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులు వినియోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం తో నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వం సేకరిస్తామన్నారు. డిజిటల్ గా వేలిముద్రలను భద్రత పరుస్తామన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో, పగటి వేళల్లో జాతరలు, ఉత్సవాలు, బందోబస్తులలో , అనుమానిత ప్రాంతాలలో, గస్తీ విధులలో అనుమానితులను ఆరా తీసి , నేరస్తుల ను గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తారన్నారు. నేర పరిశోధనకు అనువుగా లైవ్స్కానర్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇది వరకే దొంగతనాలకు పాల్పడిన వారి నేరాల వివరాలు, ఫోటోలు, వేలి ముద్రలు ఇప్పటికే సాఫ్ట్ వేర్లో పొందుపర్చారన్నారు. వీరు భవిష్యత్తులో ఎక్కడైనా ఎలాంటి నేరానికి పాల్పడినా వేలిముద్రల సాయంతో వెంటనే దొరికిపోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా నేరం జరగగానే కొత్తగా పట్టుబడిన నేరస్థుల వివరాలను, అక్కడ సేకరించిన వేలిముద్రలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్కు అనుసంధానం చేస్తారన్నారు. ప్రస్తుతం వేల మంది వేలిముద్రల్లో నిందితుల వేలిముద్రలను సరిపోల్చుకోవడం నిముషాల వ్యవధిలోనే పూర్తవుతోందన్నారు. అనుమానితులను ఆరా తీయడంలో , విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులల్లో నేరస్తులు కొత్త పద్ధతుల్లో చోరీలకు పాల్పడుతున్నారన్నారు. నేరాల కట్టడికి ఆధునిక సాంకేతిక విధానం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. నేర నియంత్రణ పై పటిష్ట నిఘా ఉంచి, ప్రజల భద్రతకు భరోస్తా కల్పిస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజో మూర్తి, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటాచలపతి ఉన్నారు.

## మండలానికి 179 ఇంకుడు గుంటలు మంజూరు: ఎంపీడీవో శివకుమార్



శ్రీచక్ర ప్రతినిధి సైదాపురం ఫిబ్రవరి 14నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసి,అదేవిదంగా ఇంటి నుంచి వెలువడే వ్యర్థమైన నీటిని, భూమిలోనికి ఇంకింప చేయడం ద్వారా పరిసరాల పరిశుభ్రతను కాపాడటం వంటి కార్యక్రమాలను నిర్వహించి,ప్రజలను చైతన్య వంతులను,చేసేందుకు ఈ ఇంకుడు గుంటల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సైదాపురం మండల అభివృద్ధి అధికారి ఎం పురుషోత్తం శివకుమార్ శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా కలెక్టర్ అదేశాలతో,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద,సైదాపురం మండలానికి 179 సోకు ఫిట్స్ ను,మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంకుడు గుంతకు, 6000 రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ఒక్కొక్క సచివాలయానికి ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించినట్టు ఆయన తెలిపారు. ఇంకుడు గుంటల నిర్మాణ పనులు,15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన లింగనపాలెం సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీవో చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అలేఖ్య, తదితరులు ఉన్నారు.

## ఆట పాటల ద్వారా విద్యాభ్యాసాన్ని అందించాలి

### శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ కవిత



కోట ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) : అంగన్వాడీ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాభ్యాసాన్ని అందించాలని అంగన్వాడి కార్యకర్తలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని చిట్టేడు జడ్పీ హైస్కూల్ నందు పోషన్ భీ పడాయి భీ అనే శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు టీవీ డిస్ప్లే నందు పలు రకాల ఆట పాటల ద్వారా విద్యాభ్యాసాన్ని నేర్చుకునే విషయాలను ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. సులభంగా బాల్య దశలోనే పిల్లలు విద్యాభ్యాసాన్ని ఎలా నేర్చుకోవాలో అనే నైపుణ్యాలను ఆట పాటల ద్వారా పలు విషయాలను వివరించారు. అదే విధంగా అంగన్వాడి పిల్లలు తీసుకునే ఆహారంలో భాగంగా సరైన పోషణ,పౌష్టికాహారం,గ్రోత్ మానిటరింగ్,తల్లి పాల గురించి,తదితర లాంటి పిల్లలకు ఉపయోగపడే పలు అంశాలను గురించి క్షుణ్ణంగా వివరించారు. చిన్నప్పుడే సరైన, పౌష్టికాహారం,పోషణ తీసుకునే విధానంలో కొవ్వులు,విటమిన్లు, కార్బోహైడ్రేట్స్,ప్రోటీన్లు,ఖనిజ లవణాలు, పిండి పదార్థాలు ఉండే విధంగా సమతల ఆహారాన్ని తీసుకునే విధంగా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా శ్రేష్టమైన తల్లిపాలను తీసుకోవడం ద్వారా పిల్లలు ఎదుగుదల సంపూర్ణంగా ఉంటుందన్నారు. సకాలంలో సరైన పౌష్టికాహారాన్ని అందించగలిగితే పిల్లల యొక్క ఎత్తు,బరువు, పెరుగుదల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,అంగన్వాడి కార్యకర్తలు రాజేశ్వరి,రూప,ఆర్వి. రమణమ్మ,కోమది,తదితరులు

## ఆరు లక్షల రూపాయల పంచాయతీ నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభం



కోట ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) : కోట మండలంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో పంచాయితీ నిధుల్లో భాగంగా ఆరు లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో జరుగుతున్న పనులను నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్. జలీల్ అహ్మద్ లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట పంచాయతీలో అభివృద్ధి పనులు చురుకుగా జరగతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోట పంచాయతీ సర్పంచ్ ఇండ్ల. వెంకట రమణమ్మ,ఉప సర్పంచ్ గాది. భాస్కర్,గూడూరు కిరణ్,పోలమ్మ,తదితరులు ఉన్నారు.

# రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి : కోట తాహాసిల్దార్ కే.జేజే రావు

### రీ సర్వే లో తప్పులు,తడకలు లేకుండా వేగవంతం చేయాలి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బరాయుడు వెల్లడి



కోట ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) : రీ సర్వేలో ఎలాంటి తప్పులు,తడకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కోట తాహాసిల్దార్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక తాహాసిల్దార్ కార్యాలయంలో ఉన్న సర్వేయర్ గదిలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మండల సర్వేయర్ గోపిరెడ్డి,తదితర గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కే.జేజే రావు మాట్లాడుతూ మండలంలోని అల్లంపాడు గ్రామాన్ని మోడల్ విలేజీగా గుర్తించడం జరిగిందని ఈ నేపథ్యంలో అల్లంపాడు గ్రామంలో 821.38 సెంట్లు పట్టా భూమి,అదేవిధంగా 201.43 సెంట్లు ప్రభుత్వం భూమి ఉందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టు ను రీసర్వే చేసే నేపథ్యంలో ఎలాంటి తప్పులు, తడకలు లేకుండా చూడాలని సర్వేయర్లు, అల్లంపాడు గ్రామ విఆర్ఓ లకు పలు సూచనలు,సలహాలను ఇవ్వడం జరిగింది. సాగులో ఉన్న వారికి నోటీసులు పంపి వారిని ఆయా భూముల వద్దకు రమ్మని ముందస్తుగా సమాచారం ఇస్తున్నామన్నారు. ఈ సర్వేలో కూడా సబ్ డివిజన్లు కూడా సరిచేస్తున్నామన్నారు. అందులో భాగంగా సర్వేయర్లతో కలిసి రివ్యూ చేయడం జరిగింది. ఇదివరకే కోట తాహాసిల్దార్ కటారి. జేజే రావు రీ సర్వేలో భాగంగా నాలుగు టీంలను ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేసుబ్బరాయుడు సర్వేయర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని చేశారు, ఎన్ని చేయాలి అనే కోణంలో ఆరా తీశారు. అంతేకాకుండా రీ సర్వేలో పలు విషయాలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ కటారి. జయ జయ రావు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బరాయుడు,మండల సర్వేయర్ గోపిరెడ్డి,వీఆర్వో పి. కృష్ణ,తదితర గ్రామ సర్వేయర్ లు మహేష్,తేజస్విని ,సుబ్రహ్మణ్యం,హరికృష్ణ లు ఉన్నారు.

# రక్తదానం మహాదానం :మండల విద్యాశాఖాధికారి





భీమవరం ఫిబ్రవరి 14( శ్రీ చక్ర )జిల్లా కలెక్టర్ . సి.నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వివిధ ప్రభుత్వ శాఖల నుండి రక్త సేకరణలో భాగంగా జిల్లా విద్యాధికారి నారాయణ ఆదేశాల ప్రకారం నేడు విద్యాశాఖ నుండి రాయలం గ్రామపంచాయతీలో గల ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యాశాఖ నుండి రక్తసేకరణలో భాగంగా ఈరోజు భీమవరం పట్టణంలోని రాయలం గ్రామంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు ఆకివీడు కాళ్ళ, ఉండి మండలాల ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు రక్తదానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎం శివరామభద్రి రాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సేకరించిన రక్తం ఎంతో మంది జీవితాలను కాపాడుతుందని, భీమవరం పట్టణానికి దగ్గరలో రాయలం గ్రామం లో రెడ్ క్రాస్ సంస్థ నూతన భవనంలో అత్యంత ఆధునికమైన పరికరాలతో నిర్వహిస్తున్నామని, ఇది జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, రక్తం కావలసినవారు వేరొక్ దాతను తీసురాకుండానే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తో నేరుగా బ్లడ్ సెంటర్ కు వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రక్తాన్ని తీసుకువెళ్లవచ్చని అన్నారు. విద్యాశాఖ నుండి ఎక్కువమంది రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన క్యాంపులో ఆకువీడు మండల విద్యాశాఖాధికారి వి.సీతారామయ్య ప్రసన్న భారతి , ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు (అంద మహిళ ) రక్తదానం చేసి అందరి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారుగా 25 మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది. రత్తదాతలను మండల విద్యాశాఖాధికారులు రవీంద్ర వి సీతారామయ్య బి.జ్యోతి,, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ శివరామ భద్రిరాజు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ ట్రెజరర్ కె బి తిరుపతిరాజు, కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు, లైఫ్ మెంబర్ జీ కృష్ణారావు బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సాధించాలి

### కాజులూరు.ఎంపీడీవో రాంబాబుస్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ పై అవగాహన.





కాజులూరు, ఫిబ్రవరి 14(శ్రీచక్ర)గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టేలా చూడాలని కాజులూరు ఎంపీడీవో జే. రాంబాబు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా- స్వచ్ఛదివాస్ కార్యక్రమంలోభాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాల షన్మోహన్ ఆదేశాలు మేరకు మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ శనివారం తాగునీటి వనరులు శుభ్రపరచడం, చెత్తా తొలగించడం , వాటర్ స్టోరేజ్ ట్యాంకర్ వద్ద ఉన్న గార్బేజిను క్లీన్ చేయడం, కెనాల్ లో ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు తగిన శ్రద్ధ చూపాలన్నారు. దీనితోపాటు తడి చెత్త ,పొడి చెత్త విడివిడిగా సేకరణ చేసే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ అంశంలో ప్రజల భాగస్వామ్యంను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని కార్యదర్శులకు ఎంపిడివో సూచించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా కాజులూరులో కూటమి శ్రేణులు ప్రచారం



కాజులూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర)ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మద్దతుగా కాజులూరు మండల బిజెపి, ఎన్డీఏ కూటమి శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏ మేరకు శుక్రవారం ఎన్డీఏ కూటమి రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, జనసేన కూటమి నాయకులతో కలిసి కాజులూరు గ్రామంలో సుమారు 54 మంది ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ని కలిసి పాంప్లెట్ ఇచ్చి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగిందని అన్నారు, ఉప్పుమిల్లి ఎంపీటీసీ కొప్పిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ, మన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని తప్పకుండా గెలిపించేలా అందరూ కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాళ్ళ వెంకటరమణ జనసేన ప్రచార కమిటీ ఇన్చార్జి చోడిశెట్టి శ్రీనివాసు, మండల బిజెపి మాజీ అధ్యక్షులు సలాది వీరబాబు, నామా విష్ణు చక్రం, పెంటపాటి పద్దరాజు కొండయపాలెపు సతీష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోట ప్రధాన రహదారిపై నూతన కల్వర్టును నిర్మించాలి

### ఆర్ అండ్ బి డీఈని కోరిన మాజీ ఎంపిపి నల్లపరెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి



కోట ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) : కోట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ మార్గంలో కోటలోని ఎన్సీఆర్ నగర్ ప్రాంతంలోనికి వెళ్లే రహదారి సమీపంలో కాలువపై ఉన్న కల్వర్టు పై మినహా పనులు చురుగ్గా సాగుతున్నాయి. కల్వర్టు వెడల్పుతో పోలిస్తే కొత్తగా చేపట్టిన రోడ్డు విస్తరణ ఎక్కువైనందున వాహనాల రాకపోకలకై కల్వర్టు పునర్నిర్మాణం తప్పనిసరి అయింది. ఇందుకు అదనపు నిధులు అవసరత ఉన్న నేపథ్యంలో కోట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి,తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు నల్లపరెడ్డి. జగన్మోహన్ రెడ్డిలు పలువురితో కలిసి శుక్రవారం ఉదయం కల్వర్టును ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం స్థానిక వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నల్లపరెడ్డి. వినోద్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే పాశిం. సునీల్ కుమార్ సహకారంతో కోట మండలంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా పాశిం. సునీల్ కుమార్ సహకారంతో కోట పంచాయతీ అభివృద్ధిని అభివృద్ధి బాట లో నడిపిస్తామన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణకు అనుగుణంగా నూతన కల్వర్టు నిర్మాణంతో బస్సులు,లారీలు,భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు గాను ఆర్ అండ్ బీ డీఈతో మాట్లాడానన్నారు. కల్వర్టు నిర్మాణ అవసరతను వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించి సోమవారం లోపు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారని వినోద్ కుమార్ రెడ్డి తెలియజేశారు. కల్వర్టు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకై ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తో మాట్లాడుతానని వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు. కోట అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇండ్ల. వెంకటరమణమ్మ,ఉపసర్పంచ్ గాది. విజయభాస్కర్,కోట మాజీ ఎంపీటీసీ ఎస్థానిబాష, షేక్ ఇక్బాల్,కోట పంచాయతీ వార్డు మెంబరు షేక్. రఫీ,ఏవీ సుబ్రహ్మణ్యం,మద్రి. పోలయ్య,స్థానికులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్ ప్రతిభవంతులను సత్కరించిన ఎమ్మెల్యే పులపర్తి



భీమవరం ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) జెఈఈ మెయిన్స్ -2025 పరిక్ష ఫలితాల్లో భీమవరం తిరుమల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడం ఉభయ గోదావరి జిల్లాలకే గర్వకారణమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతిభ ప్రతిభావంతులను ఎమ్మెల్యే అంజిబాబు సత్కరించారు. జిల్లాలోనే మొదటి నాలుగు స్థానాలు సాధించిన భీమవరం తిరుమల విద్యార్థి పిజె హర్ష వర్ధన్ 99.76 పర్సంటైల్, ఎ శివకార్తీక్ - 99.74, జి వెంకట్ - 99.18, ఏం సాయిచరణ్- 99.03 పర్సంటైల్ సాధించారు. 4గురు 99.5 పర్సంటైల్, 7 గురు 99 పర్సంటైల్, 17 మంది 98 పర్సంటైల్, 43 మంది 95 పర్సంటైల్, 64 మంది, 93 పర్సంటైల్, 105 మంది, 90 పర్సంటైల్ సాధించడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఏవో రంగా శ్రీనివాస్, పొత్తూరి బాపిరాజు, చెరుకువాడ రంగసాయి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భీమవరం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరం

**– రక్తదానం చేసిన సుమారు20 మంది ఉద్యోగులు**
**– జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు**

భీమవరం ఫిబ్రవరి 14( శ్రీ చక్ర )36వ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం భీమవరం, డి. టి. ఓ. కార్యాలయం లో బ్లడ్ డొనేషన్ క్యాంపు రెడ్ క్రాస్ అద్వర్యం శుక్రవారం నిర్వహించారు.. ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి టి. ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ , సి హెచ్ వెంకటరమణ , కె. ఎస్. ఎన్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ ఎల్ . సుబ్బ లక్ష్మి , ఎస్ వి వి సత్యనారాయణ, ఏ ఎస్ పి తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ బ్లడ్ క్యాంపు లో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ వెంకటరమణ తో సహా మొత్తం 20 మంది రక్త దానం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి. ఉమా




మహేశ్వరరావు మాట్లాడుతూ రక్త దానం చేసి మరొకరి ప్రాణం కాపాడటం ఎంతో గొప్పవిషయం అని రక్త దానం చేసిన వారిని అభినందించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. ఉమా మహేశ్వరరావు ని సత్కరించారు.

## పుల్వామా దాడిలో వీర మరణం పొందిన వీర జవాన్లకు ఘన నివాళులు




భీమవరంఫిబ్రవరి14(శ్రీచక్ర)అఖిలభారత విద్యార్థి పరిషత్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శాఖ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14 న పుల్వామాఎటాక్లో వీర మరణం పొందిన వీర జవాన్లకు భీమవరం ఆదిత్య డిగ్రీ కళాశాల యందు నివాళులర్పించడం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ కళాశాల యాజమాన్యం భీమవరం విభాగ్ కన్వీనర్ కాగిత డిన్ను చందు, రాయి వెంకట్ జగదీష్ షణ్ముఖ సాయి తదితర కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

## గులాబీ పుష్పాలతో బాలత్రిపుర సుందరి దేవి పూజ



భీమవరం ఫిబ్రవరి 14 శ్రీ చక్ర మాఘమాసాన్ని పురస్కరించుకుని భీమవరం మెంటేవారి తోటలోని విజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారికి శుక్రవారం గులాబీ పుష్పాలతో చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో పట్టణానికి చెందిన కడలి సుబ్రహ్మణ్యం, నాగమణి దంపతులచే కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలునిర్వహించారు. ముందుగా అమ్మవారికి సహస్ర కుంకుమార్చన చేసి 15 కేజీల గులాబీ పుష్పాలతో చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మార్చి 17 నుండి 31 వరకు 10వ తరగతి పరీక్షలు

**జిల్లాలో 135 కేంద్రాల్లో హాజరు కానున్న 24,909 మంది విద్యార్థులు**
**ఎక్కడా కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలి**
**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి...జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




భీమవరం: ఫిబ్రవరి 14, శ్రీ చక్ర.మార్చి 17 నుండి 31 వరకు 10వ తరగతి రెగ్యులర్ వారికి, 17 నుండి మార్చి 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పది పరీక్షల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 128 కేంద్రాల్లో 24,393 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి రెగ్యులర్, ప్రైవేటు మొత్తం 516 మంది విద్యార్థులకు గానూ 7 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 135 కేంద్రాల్లో 24,909 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలను నిల్వ ఉంచుటకు గానూ 25 పోలీస్ స్టేషన్లలో కస్టడీ ఏర్పాట్లను చేయాలన్నారు. రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమిషనర్లకు, డి.పి.ఓ కు ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్.టి.సి వారికీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. పరీక్షల పర్యవేక్షణ కు మండల స్థాయి లో నున్న గజెటెడ్ అధికారులను వేయాలని, అన్ని కేంద్రాలను ప్రతి రోజు సందర్శించి, ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా ప్రతి ఒక్కరూ చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డిఇఓ ఇ.నారాయణ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం.సత్యనారాయణ, ఇంటర్మీడియట్ జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వి నాగేశ్వరరావు, డిపిఓ బి అరుణ శ్రీ, డిఎంహెచ్ఓ భాను నాయక్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఆర్.టి.సి, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విజేతలకు మోడరన్ అధినేత జివిరావు అభినందనలు

రామచంద్రపురం, ఫిబ్రవరి 14(శ్రీచక్ర)వాలీబాల్ విభాగంలో విజేతలుగా నిలిచిన తమ విద్యార్థులను మోడరన్ అధినేత జి బీ రావు అభినందనలు తెలిపారు. ఈమేరకు నెహ్రూ యువ కేంద్రం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో భాగంగా రామచంద్రపురానికి చెందిన లయన్ జి వి రావు మోడరన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో రన్నర్స్ గా గెలుపొందారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాలీబాల్ పోటీల్లో రన్నర్స్ గా నిలిచిన విద్యార్థులను మోడరన్ డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ కరస్పాండెంట్ లయన్ జీవి రావు , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి మాణిక్యం, అధ్యాపక బృందం తదితరులు కలిసి ఈసందర్భంగా అభినందించారు ఈసందర్భంగా జివిరావు మాట్లాడుతూ తమ విద్యా సంవస్థల్లోవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు క్రీడల్లో కూడా మరింత ప్రతిభను కనబరిచాడు ఆనందంగా ఉందన్నారు.

## మైక్రో సెల్యులర్ రబ్బర్ పాదరక్షలు పంపిణీ....!




రామచంద్రపురం, ఫిబ్రవరి 14(శ్రీచక్ర)కుష్టి వ్యాధిగ్రస్తులకు మైక్రో సెల్యూరా రబ్బర్తో తయారుచేసిన పాదరక్షలు, అల్సర్ కిట్లు పంపిణీ చేశారు. ఈమేరకు రామచంద్రపురం మండలం ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొనసాగుతున్న స్పర్శ ప్రోగ్రాం లో జిల్లా డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ మాధవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆశా కార్యకర్తలంతా ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించి అంగవైకల్యం రాకుండా చూడాలని కోరారు .అదే విధంగా ఎల్సిడిసి కార్యక్రమంలో జిల్లాలో ఇంతవరకు 14 కొత్త కేసులను గుర్తించి చికిత్స అందించడం జరిగిందన్నారు .గత ఏప్రిల్ నుంచి జనవరి నెల వరకు 77 కొత్త కేసులను గుర్తించి చికిత్స అందించడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 మంది కుష్ వ్యాధిగ్రస్తులకు మైక్రో సెల్యులర్ రబ్బర్ తో ప్రత్యేకంగా తయారు చేసిన పాదరక్షలు మరియు అల్సర్ కిట్లు డాక్టర్ ప్రశాంతి మరియు డాక్టర్ సందీప్ ల చే వ్యాధిగ్రస్తులకు అందజేశారు ,ఆశ కార్యకర్తల చేత కుష్టి వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి అంగవకేల్యం రాకుండా కాపాడుతానని తద్వారా దేశాన్ని కుష్టు రహిత దేశంగా చేయడానికి కృషి చేస్తానని ప్రమాణం చేయించడం అయినది . నోడల్ పెర్సన్ గంగాధర్, , ఏఎన్ఎం లు, ఆశాలు పాల్గొన్నారు..

## ఎన్సిసి క్యాడిట్ హోదాలో కృత్తివెంటి విద్యార్థికి దక్కింది అరుదైన అవకాశం

**కళాశాలల ఆధ్వర్యంలో సాయి రోహిత్ కి ఘన సత్కారం**



రామచంద్రపురం, ఫిబ్రవరి 14(శ్రీచక్ర)కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యాసంస్థల్లో ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న పెండ్యాల సాయి రోహిత్ కు ఎన్సిసి క్యాడిట్ హోదాలో న్యూఢిల్లీలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అరుదైన అవకాశం దక్కింది. దీంతో అక్కడ నుండి తిరిగి వచ్చిన సాయిరోయిత్ ని శుక్రవారం ఘనంగా సత్కరించారు. రామచంద్రపరం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యాసంస్థల్లో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న పెండ్యాల సాయి రోహిత్ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొని వచ్చాడు . ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు ,ఉన్నత పాఠశాల,జూనియర్కళాశాల,డిగ్రీకళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో సాయిరోహిత్ ని విద్యార్థి తల్లిదండ్రులు పెండ్యాల సాయి శ్రీనివాస్ రమాదేవి సమక్షంలో ఘనంగా సత్కరించారు తొలుత సాయి రోహిత్ ని ఎన్సిసి గౌరవ వందనంతో వేదిక మీదకు తీసుకొచ్చారు. అనంతరంపలువురు పాల్గొన్నసభలో రోహిత్ ని అట్టహాసంగా సభావేదికపై ఘనంగా సత్కరించారు. సందర్భంగా సాయి రోహిత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రోత్సాహం, ఉపాధ్యాయుల ప్రోద్బలంతో తాను ఈరోజు ఈ స్థాయికి వచ్చానని తన నిజ జీవితంలో ఈరోజు ఎన్నటికీ మరుపురాని ఘట్టం అని తన అబిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు బి సునీత్ త్రినాధ్, హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కె .సుశీల, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఏ అరుణోదయ కుమార్ ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వరరావు శ్రీనివాసరెడ్డి ,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం అమల్లో పురోగతి లేకుంటే చర్యలు

**సంబంధిత అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**




భీమవరం ఫిబ్రవరి 14 శ్రీ చక్ర. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అమలుపై విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలో 12,808 దరఖాస్తులను రిజిస్టర్ చేసి, కేవలం 628 గృహాలకు మాత్రమే సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో పథకం అమలు మంద కోడిగా సాగడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం విస్తృత స్థాయిలో అమలు చేయడానికి రాష్ట్రంలోనే అనువుగా ఉన్న ఏకైక జిల్లా పశ్చిమగోదావరి జిల్లా అన్నారు. జిల్లా ప్రజలు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ఆర్థికంగా అన్ని విధాల స్థిరంగా ఉన్నారని, అమలు చాలా సులువైనది అన్నారు. విద్యుత్ అధికారులు పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంలో నిరాసక్తత కనిపిస్తున్నట్లు కానవస్తుందన్నారు. ఇంత ఆర్థికంగా బలంగా ఉన్న జిల్లాలోనే ఈ పథకాన్ని అమలు చేయలేకపోతే రాష్ట్రంలో ఎక్కడ పెద్ద స్థాయిలో అమలు చేయలేరున్నారు. ఆక్వా, అనుబంధ సంస్థలు, బులియన్ మార్కెట్, ఉన్నత వర్గాలకు చెందిన ప్రజలను లక్ష్యంగా చేసుకొని ప్రోత్సహించి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయించాలన్నారు. చాలా తక్కువ వ్యయంతో సోలార్ ప్యానల్స్ ను సబ్సిడీతో ఏర్పాటు చేసుకోవచ్చని, బ్యాంకు రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా అంతట స్థానిక నాయకులను కలుపుకుని ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడంతోపాటు, అప్పదాయ వర్గాలు వారికి లోన్లు పొందడంలో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుని ఉచిత కరెంటు పొందవచ్చు. సుదీర్ఘకాలం ఉచిత విద్యుత్తు పొందడమే కాదు మిగులు విద్యుత్తును విక్రయించి ఆదాయమూ పొందవచ్చును అంశాలను వివరించాలన్నారు. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్ల వరకు ఇన్స్టాల్ చేసుకోవచ్చునని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 78 వేల చొప్పున సబ్సిడీని అందిస్తోందన్నారు. సబ్సిడీ ఇలా.. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్కు కేంద్రప్రభుత్వం రూ. 30 వేలు స్బబిడీ ఇస్తుంది. రెండు కిలో వాట్లకు రూ. 60 వేలు, 3 కిలోవాట్లకు అయితే మరో రూ. 18 వేలు సబ్సిడీ అందిస్తుంది. అంటే ఇంటిపై 3 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుంటే రూ. 1.45 లక్షలు ఖర్చవుతుంది. దీనిపై కేంద్రం రూ. 78 వేలు రాయితీ అందిస్తుంది. మిగితా సొమ్మును ఎలాంటి గ్యారంటీ లేకుండానే బ్యాంకు ద్వారా రుణం తీసుకోవచ్చు అనేది తెలియజేయాలన్నారు. విద్యుత్ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పకడ్బందీగా రూపొందించి, నాణ్యమైన విద్యుత్ ను అందించాలని జిల్లా కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. డిమాండు, సప్లై ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకోవాలన్నారు. నూతన ట్రాన్స్ఫార్మర్లు, కన్డక్టర్లు, తదితర విద్యుత్ సామగ్రిని ముందుగానే ప్రతిపాదనను పంపి సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఏ.రఘు నాథ్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ భీమవరం ఎన్.వెంకటేశ్వర్లు, నరసాపురం మధు కుమార్, తాడేపల్లిగూడెం నరసింహమూర్తి, ఎఇలు, వెండార్స్, తదితరులు పాల్గొన్నారు.

## వంటమనిషితో అసభ్య ప్రవర్తన


**స్తంభానికి కట్టేసి చితకబాదిన గ్రామస్థులు**

ఒంగోలు,ఫిబ్రవరి14(శ్రీచక్ర) వంట మనిషితో అసభ్యంగా ప్రవర్తించి, ఆమెపై చెప్పుతో దాడి చేసిన ఓ ఉపాధ్యాయుడికి శాస్తి చెప్పారు. అదే గ్రామానికి చెందిన కొందరు పట్టుకుని దేహశుద్ధి చేశారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేముల వెంకట రవికుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా చెప్పుతో కొట్టాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు ఉపాధ్యాయుడిని నిలదీయగా.. 'మీరేంటి నాకు చెప్పేది..' అంటూ వారిపై ఎదురుదాడికి దిగాడు. రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో స్థానికులు విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు.




# గౌతమ్ గంభీర్‌కు షాక్..! హెడ్‌కోచ్ కూడా బీసీసీఐ కొత్త రూల్స్‌ను పాటించాల్సిందే..!

టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ షాక్ ఇచ్చింది. స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా పర్యటనలో ఓటమి తర్వాత బీసీసీఐ పది పాయింట్లతో కొత్త రూల్స్‌ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. స్వదేశంలో ఇంగ్లాండ్ జరిగిన సిరీస్ నుంచే అమలులోకి తీసుకువచ్చింది. కుటుంబంతో ఆటగాళ్లు కలిసి ఉండడం, ఆటగాళ్లు అందరూ కలిసి ప్రయాణించడం తదితర పది రూల్స్‌ను తీసుకువచ్చిన విషయం విధితమే. ఆటగాళ్లతో పాటు సపోర్టింగ్ స్టాఫ్ సైతం ఒకే హోటల్‌కు వెళ్లేందుకు అనుమతి ఉండదు. దుబాయిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి సైతం ఇవే నిబంధనలు అమలు చేయాలని బీసీసీఐ నిర్ణయించింది. గంభీర్ పీఏ (పర్సనల్ అసిస్టెంట్) సైతం మరో హోటల్‌లోనే బస చేయాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది. గతంలో ఎవరికి ఇవ్వని స్వేచ్ఛ గంభీర్‌కు బీసీసీఐ ఇచ్చింది.సపోర్టింగ్ స్టాఫ్ నుంచి ప్రతి అంశంలోనూ అతని నిర్ణయానికి పెద్ద పీట వేసింది. ఇటీవల వరుస వైఫల్యాల నేపథ్యంలో బీసీసీఐ ఆటగాళ్లతో పాటు అటు స్టాఫ్‌కు సైతం కొత్త రూల్స్‌ను తీసుకువచ్చింది. ఇంగ్లాండ్‌తో జరిగిన హోం సిరీస్‌లో గంభీర్ పీఏ ప్రతి చోటా కనిపించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో పర్సనల్ అసిస్టెంట్ ఉన్నది ఒక హెడ్‌కోచ్ గంభీర్‌కు మాత్రమే. తాజాగా హెడ్‌కోచ్‌కు సైతం ఆటగాళు , మిగతా సపోర్టింగ్ స్టాఫ్‌కు సైతం కొత్త రూల్స్‌ను తీసుకువచ్చింది. గంభీర్ మేనేజర్, పీఏ వీఐపీ బాక్స్‌లో కూర్చోవడం, జట్టు ప్రయాణించే బస్‌లో ప్రయాణించకూడదని, జట్టు ఉండే హోటల్‌లో ఉండకూడదని ఆంక్షలు విధించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. హెడ్‌కోచ్ పీఏ విషయంలో ఓ అధికారి బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జాతీయ సెలెక్టర్ల కోసం ఏర్పాటు చేసిన కారులో గంభీర్ పీఏ ఎందుకు కూర్చున్నాడు ? ప్రైవేటు వ్యక్తి మధ్య ఇతర విషయాలను చర్చించకూడదని.. అడిలైడ్‌లో వీఐపీ బాక్స్‌లో ఎందుకు ఉన్నాడు? అనే విషయాలపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం.వాస్తవానికి బీసీసీఐ డ్రెసింగ్ రూమ్ చర్చలను బయటకు లీక్ కాకుండా చూడాలని భావిస్తున్నది. గత కొన్ని నెలలుగా భారత డ్రెస్సింగ్ రూమ్ నుంచి లీక్‌లు సర్వసాధారణంగా మారాయి. ఆస్ట్రేలియా పర్యటనలో కూడా డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగిన చర్చలు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తుంది. మరో వైపు పది పాయింట్ల రూల్స్‌ను కఠినంగా అమలు చేయాలని బీసీసీఐ నిర్ణయించింది. రాబోయే చాంపియన్స్ ట్రోఫీ సమయంలోనూ ఆటగాళ్లను కుటుంబీకులకు అనుమతి ఉండదు. ఏవైనా మినహాయింపులు కావాలని కోరుకుంటే మాత్రమే వారి ఖర్చులను ఆటగాడే భరించాల్సి ఉంటుంది. అలాగే, వ్యక్తిగత చెఫ్‌లు, హేర్ స్టయిలిస్ట్, ఏజెంట్స్‌ను సైతం నిషేధించిన విషయం తెలిసిందే.




# క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్.. ఐపీఎల్-2025 అప్‌డేట్ వచ్చేసింది..! తొలి మ్యాచ్ ఎప్పుడంటే..?

ఎఖఒ 2025 । ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 (ఎఖఒ) 18వ ఎడిషన్ మార్చి 22న మొదలవనున్నది. ఈ సీజన్ తొలి మ్యాచ్ గతేడాది చాంపియన్స్‌గా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనున్నది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరుగుతుందని క్రిక్‌బజ్ నివేదిక పేర్కొంది. ఆర్‌సీబీ కొత్త సీజన్‌లో కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో బరిలోకి దిగుతుంది. అలాగే, గతేడాది రన్నరప్‌గా నిలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్ (ఏఖీఊ) సైతం తన తొలి మ్యాచ్ హోంగ్రౌండ్ అయిన హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తుంది. ఫస్ట్ మ్యాచ్‌ను మార్చి 23న ఆదివారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషన్ స్టేడియంలో రాజస్థాన్ (ఖీఖీ)తో తలపడనున్నది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం జరుగున్నట్లు నివేదిక పేర్కొంది.షెడ్యూల్ అధికారిక ప్రకటన రావాలి..ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు బీసీసీఐ అధికారికంగా షెడ్యూల్‌ను విడుదల చేయలేదు. బోర్డు కొన్ని కీలక మ్యాచుల తేదీలను ఫ్రాంచైజీలతో షేర్ చేసినట్లు సంబంధితన వర్గాలు తెలిపాయి. ఫైనల్ మ్యాచ్ ఆదివారం మే 25న కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరుగునున్నట్లు తెలుస్తున్నది. జనవరి 12న ముంబయిలో జరిగిన బీసీసీఐ ప్రత్యేక సర్వ సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పాల్గొన్నారు. అనంతరం ఐపీఎల్ షెడ్యూల్‌పై కీలక ప్రకటన చేశారు. మార్చి 23 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుందని వెల్లడించారు. తాజాగా బోర్డు మార్చి 22 నుంచి ఐపీఎల్‌ను ప్రారంభించాలని నిర్ణయించినట్లు నివేదిక చెప్పింది. బ్రాడ్‌కాస్టర్స్ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఐపీఎల్-2025 సీజన్‌లో గతంలో మాదిరిగానే 10 వేదికల్లో మ్యాచులు జరుగుతాయి. అలాగే, ఈ సారి ఐపీఎల్ మ్యాచులకు ఈ సారి కొత్త వేదికల్లోనూ పలు మ్యాచులు నిర్వహించనున్నారు. ఈ సారి మ్యాచులు అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లన్‌పూర్, ఢిల్లీ, జైపూర్, కోల్‌కతా, హైదరాబాద్, గువాహటి, ధర్మశాలలో జరుగుతాయి. రాజస్థాన్ రాయల్స్ గువాహటిని రెండో హోంగ్రౌండ్‌గా ఎంపిక చేసుకుంది. మార్చి 26, 30 తేదీల్లో ఇక్కడ రెండు మ్యాచులు జరుగనున్నాయి. రాజస్థాన్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచులు ఆడుతుంది. పంజాబ్ కింగ్స్ కొన్ని మ్యాచులు ధర్మశాలలోను జరుగుతుంది. ఈ సారి హిమాచల్‌ప్రదేశ్‌లోని మైదానం మూడు మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. క్వాలిఫైయర్-1 ఎలిమినేటర్ మ్యాచులు హైదరాబాద్‌లో జరుగుతాయి. అయితే, క్వాలిఫైయర్-2, ఫైనల్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతాయి. ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ రెండు మూడు రోజుల్లోనే బీసీసీఐ విడుదల చేయనున్నట్లు తెలుస్తున్నది. ఐపీఎల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరిలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఐసీసీ ఈవెంట్‌కు పాకిస్థాన్, దుబాయిలో జరుగనున్నాయి. టీమిండియా మ్యాచులన్నీ దుబాయి వేదికగా ఆడుతుంది. ఫైనల్‌కు భారత్ చేరితే దుబాయిలోనే జరుగుతుంది. చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న మొదలై.. మార్చి 9 వరకు కొనసాగనున్నది. ఆ తర్వాత ఐపీఎల్ సంగ్రామం మొదలుకానున్నది.




# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఆదుకోండి... ఏపీ ప్రభుత్వానికి గోల్డ్‌మెడలిస్ట్ రిక్వెస్ట్!

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, తనను ఆదుకోవాలని భారత హర్డిల్ క్వీన్, తెలుగు తేజం జ్యోతి యర్రాజీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. ఆర్థిక భద్రత లేకపోవడం వల్ల తన కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని జ్యోతి యర్రాజీ ఆవేదన వ్యక్తం చేసింది. విశాఖపట్టణానికి చెందిన 25 ఏళ్ల జ్యోతి యర్రాజీ.. ఉత్తరఖాండ్‌లోని డెహ్రాడూన్ వేదికగా జరుగుతున్న 38వ నేషనల్ గేమ్స్‌లో రెండు స్వర్ణ పతకాలు సాధించింది. 100 మీటర్ల హర్డిల్‌ను 13.10 సెకండ్లలోనే పూర్తి చేసి నేషనల్ గేమ్స్ రికార్డ్‌ను బ్రేక్ చేసింది.ఈ ప్రదర్శనతో సౌత్‌కొరియా వేదికగా జరగబోయే ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 2025కు అర్హత సాధించింది. 200 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్‌లోనూ జ్యోతి యర్రాజీ విజేతగా నిలిచింది. 23.35 సెంకండ్లలోనే రేసును పూర్తి చేసింది. చైనా వేదికగా జరిగిన 2023 ఆసియా గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. పారిస్ ఒలింపిక్స్ 2024లోనూ భారత్ తరఫున హర్డిల్స్ ఈవెంట్‌లో బరిలోకి దిగింది.ఇన్ని ఘనతలు సాధించినా జ్యోతి యర్రాజీ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. జ్యోతి యర్రాజి తండ్రి సూర్యనారాయణ స్థానికంగా సెక్యూరిటీ గార్డు. అతని వేతనం నెలకు రూ. 7000. తల్లి పేరు కుమారి. ఆమె ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తోన్నారు. ఆమెకు చాలి చాలని జీతం. రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ సహకారంతో జ్యోతి యర్రాజీ అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఆమెకు సంబంధించిన ట్రైనింగ్, న్యూట్రిషన్ రిలయన్స్ ఫౌండేషన్ చూసుకుంటుంది. జ్యోతి యర్రాజీ రైల్వేలో పనిచేస్తోనప్పటికీ గౌరవ వేతనం అందడం లేదు. నెలకు రూ. 27వేల రూపాయల వేతనం మాత్రమే జ్యోతికి వస్తోంది.తన కుటుంబానికి ఆర్థిక భద్రత లేకపోవడం తన కెరీర్‌కు అడ్డంకిగా మారిందని జ్యోతి ఆవేదన వ్యక్తం చేసింది. ఏపీ ప్రభుత్వం నుంచి తనకు ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని, కనీసం ఓ మంచి ఉద్యోగమైనా ఇవ్వాలని ఆమె రిక్వెస్ట్ చేసింది. తాజాగా మైకేల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తనకు అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. లేకుంటే భవిష్యత్తులో అథ్లెటిక్స్‌ను ఎవరూ కెరీర్‌గా ఎంచుకోరని అభిప్రాయపడింది.'ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచిన అథ్లెట్లకు ఇతర రాష్ట్రాలు రూ. 3 కోట్లు ఇస్తే.. నాకు మాత్రం రూ. 20 లక్షలే ఇచ్చారు. ఈ విషయంలో ఎందుకు సమానత్వం లేదు. ఇప్పటికే నా తల్లిదండ్రులు ఎన్నో త్యాగం చేశారు. ఇప్పటికీ సరైన ఆర్థిక భద్రత లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రపంచ స్థాయి అథ్లెట్ అంటే ఏంటో కూడా నా తల్లికి తెలియదు. ఆమె ఇప్పటి వరకు వైజాగ్ దాటి రాలేదు. నా తల్లిదండ్రులకు నేను మెరుగైన జీవితాన్ని ఇవ్వాలనుకుంటున్నాను. అలా చేయడానికి నాకు సాయం కావాలి.




# ఆసీస్ టూర్‌కు 27 బ్యాగులు తీసుకెళ్లిన క్రికెటర్.. 250 కేజీల లగేజీ ఫీజు చెల్లించిన బీసీసీఐ



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలో ఇటీవల భారత్ టెస్టు సిరీస్ ఆడిన విషయం తెలిసిందే. ఆ సిరీస్‌లో టీమిండియా దారుణంగా ఓడింది. అయితే ఆ సిరీస్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఓ టీమిండియా మేటి క్రికెటర్ తన వెంట భారీ స్థాయిలో లగేజీ మోసుకెళ్లాడు. అతను ఆ టూర్ కోసం 27 బ్యాగులు తీసుకెళ్లినట్లు ఓ పత్రికాకథనం ద్వారా తెలిసింది. అయితే బీసీసీఐ ట్రావల్ పరిమితి రూల్స్‌ను ఆ క్రికెటర్ అధిగమించినట్లు తెలిసింది. ఆ బ్యాగుల బరువు సుమారు 250 కేజీలు ఉంటుందని అంచనా వేశారు.వాస్తవానికి విదేశీ టూర్లకు వెళ్లే క్రికెటర్లకు వంద కేజీల వరకే లగేజీ పరిమితం ఉంటుంది. కానీ ఆసీస్ టూర్‌కు ఓ పెద్ద ప్లేయర్ అదనంగా 150 కేజీల బరువు మోసుకెళ్లాడు. దీంట్లో అతనికి చెందిన బ్యాట్లతో పాటు ఫ్యామిలీ సభ్యుల బ్యాగులు కూడా ఉన్నాయి. ఆ క్రికెటర్ బ్యాగుల్లో 17 బ్యాట్లు ఉన్నాయి. ఇంకా పర్సనల్ స్టాఫ్‌కు చెందిన ఐటమ్స్ కూడా ఉన్నాయి. బీసీసీఐ రూల్స్ ప్రకారం.. ప్లేయర్ల కుటుంబీకులు, పర్సనల్ స్టాఫ్ లగేజీ వ్యక్తిగతంగా తీసుకెళ్లాల్సి ఉంటుంది.ఇక టూర్ సాగినన్ని రోజులూ ఆ ప్లేయర్ ఫ్యామిలీ కూడా అతనే వెంటే ఉన్నది. దీంతో ఆ ప్లేయర్ ఫ్యామిలీ సభ్యుల ఖర్చు కూడా బీసీసీఐ చెల్లించాల్సి వచ్చింది. ఈ ప్రక్రియ వల్ల బీసీసీఐ కొన్ని లక్షల్లో అధిక బిల్లులు కట్టింది. మిగితా క్రికెటర్లు కూడా ఆ స్టార్ ప్లేయర్ బాట పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో.. తాజాగా బీసీసీఐ కొత్త ట్రావెల్ పాలసీని తీసుకువచ్చింది. ప్లేయర్లు ఎవరైనా టీం బస్సులోనే వెళ్లాలని పేర్కొన్నది. విదేశీ టూరు 45 రోజుల షెడ్యూల్ దాటితేనే.. ఆ క్రికెటర్‌తో ఫ్యామిలీ వెళ్లేందుకు అనుమతి ఇవ్వనున్నారు.

# చాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసీసీ.. విజేతకు రూ. 19 కోట్లు





దుబాయ్: పాకిస్థాన్ వేదికగా జరగనున్న చాంపియన్స్ ట్రోఫీకి చెందిన ప్రైజ్‌మనీవివరాలను ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి వెల్లడించింది. టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ 6.9 (60 కోట్లు)మిలియన్ డాలర్లు. అయితే విజేతకు 2.24 డాలర్ల(సుమారు 20 కోట్లు) ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు. 2017లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీతో పోలిస్తే, ఈ యేడు ఇవ్వనున్న ప్రైజ్‌మనీ సుమారు 53 శాతం అధికంగా ఉన్నట్లు ఐసీసీ పేర్కొన్నది. చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8 జట్లకు కనీసం లక్షా 25 వేల డాలర్లు ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే.టర్నీలో రన్నరప్‌కు 1.12(9.72 కోట్లు) మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు. సెమీస్‌లో ఓడిన ప్రతి జట్టుకు.. కనీసం 5 లక్షల 60 వేల డాలర్ల(4.86 కోట్లు) ప్రైజ్‌మనీ అందుతుంది. చాంపియన్స్ ట్రోఫీలో ప్రతి మ్యాచ్ కీలకంకానున్నది. ప్రతి గ్రూప్ స్టేజ్‌లో గెలిచే జట్టుకు 34 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కుతుంది. ఇక టోర్నీలో అయిదు, ఆరవ స్థానాల్లో నిలిచే జట్లకు 3.50 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ అందనున్నది. ఏడు, ఎనిమిదవ స్థానాల్లో ఉన్న వారికి లక్షా 40 వేల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు.1996లో తర్వాత తొలిసారి పాకిస్థాన్ వేదికగా ఐసీసీ ఈవెంట్ జరుగుతోంది. 2025 ఎడిషన్‌లో మొత్తం 8 జట్లు.. రెండు గ్రూపులుగా తలపడనున్నాయి. ప్రతి గ్రూపు నుంచి టాప్ రెండు జట్లు సెమీస్‌కు ప్రవేశిస్తాయి. ఐసీసీ మెన్స్ చాంపియన్స్ ట్రోఫీ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జరగనున్న విషయం తెలిసిందే.

# ఆస్ట్రేలియాను చిత్తు చేసిన శ్రీలంక.. వన్డే సిరీస్ క్లీన్ స్వీప్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు వన్డే ప్రపంచకప్ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు ఊహించని పరాజయం ఎదురైంది. శ్రీలంక పర్యటనలో రెండు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 174 పరుగుల భారీ తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో రెండు వన్డేల సిరీస్‌ను శ్రీలంక కైవసం చేసుకుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 281 పరుగులు చేసింది. కుశాల్ మెండీస్(115 బంతుల్లో 11 ఫోర్లతో 101) సెంచరీతో చెలరేగగా.. చరిత్ అసలంక(66 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 78 నాటౌట్), నిషాన్ మధుషంక(70 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఆస్ట్రేలియా 24.2 ఓవర్లలో 107 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29), జోష్ ఇంగ్లీస్(27 బంతుల్లో 4 ఫోర్లతో 22) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ట్రావిస్ హెడ్(18), గ్లేన్ మ్యాక్స్‌వెల్(1) తీవ్రంగా నిరాశపరిచారు. శ్రీలంక బౌలర్లలో దునిత్ వెల్లలగే(4/35) నాలుగు వికెట్లు తీయగా.. వానిందు హసరంగా, అసితా ఫెర్నాండో మూడేసి వికెట్లు పడగొట్టారు.మరో ఐదు రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి తెరలేవనుండగా.. ఈ పరాజయం ఆసీస్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయనుంది. ఇప్పటికే కెప్టెన్ ప్యాట్ కమిన్స్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినీస్, జోష్ హాజెల్ వుడ్ ఈ టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. అనుభవం కలిగిన ఆటగాళ్లు లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతున్న ఆసీస్.. తాజాగా పసికూన శ్రీలంక చేతిలో ఓడటం చర్చనీయాంశమైంది.దిగ్గజ ప్లేయర్ సనత్ జయసూర్య శ్రీలంక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జట్టు సంచలన ప్రదర్శన చేస్తోంది. ఆయన పర్యవేక్షణలో భారత్‌పై వన్డే సిరీస్ గెలిచిన శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌లపై టెస్ట్ సిరీస్‌లు సొంతం చేసుకుంది. వెస్టిండీస్‌పై టీ20, వన్డే సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌పై వన్డే సిరీస్ గెలిచింది. ఆ జట్టుతో టీ20 సిరీస్ సమం చేసుకున్న శ్రీలంక.. తాజాగా ఆసీస్‌ను చిత్తు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో తమను ఏ మాత్రం తక్కువ అంచనా వేయవద్దని ప్రత్యర్థులను హెచ్చరించింది.



# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి.. మిస్ చేశారో మీ జీవితం ముగిసినట్లే!



మూత్రపిండాలు మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలుగా పరిగణించబడతాయి. ఇవి రక్తాన్ని శుద్ధి చేయడం, శరీరంలో నీటి సమతుల్యతను కాపాడడం, విసర్జన వ్యర్థాలను బయటికి పంపించడం, రక్తపోటును నియంత్రించడం వంటి అనేక ముఖ్యమైన పనులను నిర్వహిస్తాయి. అయితే, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, మూత్రపిండాలకు సంబంధించి అనేక సమస్యలు తలెత్తవచ్చు. దీని వల్ల కిడ్నీ స్టోన్స్, మూత్రపిండాల వైఫల్యం క్రానిక్ కిడ్నీ డిసీజ్ వంటి వ్యాధులు సంభవించవచ్చు. అందువల్ల, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం చాలా ముఖ్యం.తగినంత నీరు తాగడంశరీరంలో టాక్సిన్లు (విషపదార్థాలు) బయటికి వెళ్లడానికి మూత్రపిండాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. తగినంత నీరు తాగకపోతే, ఈ టాక్సిన్లు శరీరంలో పేరుకుపోయి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తాయి. రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగడం మంచిది. ప్రత్యేకంగా వేసవిలో మరింత నీరు తీసుకోవడం అవసరం. కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పోషకాలు సమతుల్యంగా ఉండే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, గింజలు, పొట్టు ఉన్న ధాన్యాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఉప్పును అధికంగా తీసుకోవడం మూత్రపిండాలకు హానికరం. అధిక ఉప్పు శరీరంలో రక్తపోటును పెంచి కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, మరియు ఎక్కువ ఉప్పు, కొవ్వు కలిగిన ఆహారాలను తగ్గించాలి.షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడంమధుమేహం కిడ్నీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా మూత్రపిండాల పనితీరును మెరుగుపరచవచ్చు. మధుమేహం ఉన్నవారు కిడ్నీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం తీసుకోవడం మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచవచ్చు. కాబట్టి, ప్రోటీన్ తీసుకోవడంలో సమతుల్యత పాటించడం ముఖ్యం. ముఖ్యంగా, కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు అధికంగా మాంసాహారం, గుడ్లు, పప్పుదినుసులు తినకుండా డాక్టర్ సలహా మేరకు ప్రోటీన్ పరిమితంగా తీసుకోవాలి.రక్తపోటును నియంత్రించడంఅధిక రక్తపోటు మూత్రపిండాల దెబ్బతినడానికి ప్రధాన కారణాలలో ఒకటి. కాబట్టి, నిత్యం రక్తపోటును గమనిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం అవసరం. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నడక, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు కిడ్నీ ఆరోగ్యానికి మంచివి. మెరుగైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. మెడిటేషన్, యోగా, తగినంత నిద్ర, సంతోషంగా ఉండే అలవాట్లు మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతాయిమద్యం, పొగ తాగడం మానుకోవడంధూమపానం మద్యం మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. వీటి కారణంగా మూత్రపిండాల పనితీరు మందగిస్తుంది. కాబట్టి, వీటిని పూర్తిగా మానుకోవడం ఉత్తమం.మూత్రాన్ని ఎక్కువ సేపు నిల్వ చేయడం మూత్రపిండాలకు హానికరం. దీని వల్ల మూత్రాశయంలో బాక్టీరియా పెరిగి మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లు కలిగే అవకాశం ఉంది. కాబట్టి, మూత్రం పూడిన వెంటనే బయటికి వెళ్లడం మంచిది.డాక్టర్ సలహా తీసుకోవడంకిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవడం మంచిది. ముఖ్యంగా, కుటుంబంలో కిడ్నీ సమస్యలు ఉన్నవారికి దీని అవసరం ఎక్కువ. రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు చేయించడం ద్వారా మూత్రపిండాల పనితీరును పర్యవేక్షించవచ్చు.

# ఈ బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువ... జాగ్రత్త!

ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధి డయాబెటిస్. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న భారతదేశంలో కూడా డయాబెటిస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఒత్తిడి వంటి అనేక కారణాలు చాలా మందిని డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. మన దేశంలో దాదాపు ఏడు కోట్ల మంది డయాబెటిస్ బాధితులు ఉన్నట్టు ఒక అంచనా. డయాబెటిస్ కు బ్లడ్ గ్రూప్స్ కు సంబంధం.. అధ్యయనం డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ముఖ్యంగా ఏ బ్లడ్ గ్రూప్స్ వారికి ఎక్కువగా వస్తుంది? అంటే..డయాబెటిస్ రావడానికి క్రమబద్ధమైన జీవన శైలి లేకపోవడం కారణమని ఇంతకుముందే చెప్పుకున్నాం. అయితే యూరోపియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ కు చెందిన డయాబెటాలోజియా అనే జర్నల్లో దీనిపైన నిర్వహించిన ఒక అధ్యయనం వెలుగులోకి వచ్చింది. షిర్డీ, పంచ జ్యోతిర్లింగ ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే: ప్యాకేజీలో శ్రీశైలం ఈ బ్లడ్ గ్రూప్స్ వారికే డయాబెటిస్ ఎక్కువ వచ్చే అవకాశం కొన్ని రకాల బ్లడ్ గ్రూప్స్ కు టైప్ టు డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఈ అధ్యయనంలో తేలింది. బ్లడ్ గ్రూప్ కు టైప్ టు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని నిశితంగా వెల్లడించారు. మొత్తం 80వేల మంది మహిళలను పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించారు. బ్లడ్ గ్రూపులలో ఏ, బి, ఏబి బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చారు. ఇతర బ్లడ్ గ్రూపులకు డయాబెటిస్ చాన్స్ ఎంతంటే అయితే మిగతా బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ రాదని మాత్రం చెప్పలేదు. ఇతర బ్లడ్ గ్రూప్స్ వారికి కూడా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని కానీ ఎక్కువగా డయాబెటిస్ ముప్పు పైన పేర్కొన్న బ్లడ్ గ్రూప్స్ వారికి మాత్రమే ఉందని అధ్యయనంలో వెల్లడించారు. ముఖ్యంగా బి బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి మరీ ఎక్కువగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం ఉందన్న కిషన్ రెడ్డి। మహిళలలకు డయాబెటిస్ రిస్క్ ఎంత ఎక్కువంటే ఈ రీసెర్చ్ రిపోర్టు ప్రకారం ఈ రిస్క్ మహిళలకు 21 శాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 'నీ' బ్లడ్ గ్రూప్ తో కంపేర్ చేస్తే ఏ గ్రూప్ వారికి టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదం 10% ఎక్కువ అని, ఇక నీ నెగటివ్ బ్లడ్ గ్రూప్ తో పోలిస్తే బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి రిస్క్ ఎక్కువగా ఉందని అధ్యయనం ద్వారా తెలిపారు. "వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా.. ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!" నాన్ నీ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో డయాబెటిస్ రిస్క్ ఇక బ్లడ్ గ్రూప్ కు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయలేదు. నాన్ విల్లే బ్రాండ్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ నాన్ నీ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక ఇదే డయాబెటిస్ కు దారి తీసే బ్లడ్ షుగర్ లెవెల్స్ ను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. అయితే బ్లడ్ గ్రూపు కూడా డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని కనుగొనేందుకు అధ్యయనం జరుగుతుంది.



# వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా.. ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!

ప్రకృతి మనకు అత్యంత శక్తివంతమైన ఔషధ గుణాలున్న ఆహార పదార్థాలను అందించింది. అందులో తేనె , వెల్లుల్లి అనేవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రోజువారి వంట్లో ఉపయోగిస్తాం. వీటిని కలిపి తింటే శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేదం , నేచురోపథీ ప్రకారం, ఈ రెండు పదార్థాలు శరీరాన్ని డిటాక్స్ చేయడంతో పాటు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తేనె - వెల్లుల్లి రెండు కూడా నేచురల్ యాంటీబయాటిక్స్. వెల్లుల్లిలో అలిసిన్ అనే రసాయనం ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేయగలదు తేనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. నిత్యం ఖాళీ కడుపుతో తేనె-వెల్లుల్లి తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడుతుంది. వెల్లుల్లి రక్తాన్ని పలుచని చేయడంతో పాటు, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. తేనె హెచ్చిన గుండె జబ్బులను నివారించేందుకు సహాయపడుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో పాటు, బీపీని కంట్రోల్ చేస్తుంది. నిత్యం తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉ ండటానికి సహాయపడుతుంది. ఈ రాశుల ఇళ్లల్లోకి లక్ష్మీదేవి... తలుపులు తెరిచే ఉంచాలి వృద్ధాప్యం ఆలస్యమయ్యేలా చేస్తుంది: వెల్లుల్లి పేగులలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, మంచి బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. తేనె కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పేగుల్లో గల హెలికోబాక్టర్ పైలోరి) వంటి హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించే శక్తి వెల్లుల్లికి ఉంది. తేనెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ముప్పు తగ్గించి తొలుచూపులు, ముడతలు ఆలస్యంగా రావడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి శరీర కణాల్లో జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజిని తగ్గిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది: వెల్లుల్లి కొవ్వు కణాల శక్తిని పెంచి, వాటిని వేగంగా కరిగించేలా చేస్తుంది. తేనెలో ఉండే నేచురల్ ఎంజైములు శరీరంలోని మెటబాలిజాన్ని పెంచి, కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. తేనె, వెల్లుల్లి కలిపిన మిశ్రమాన్ని గోరువెచ్చని నీటితో తీసుకుంటే బరువు త్వరగా తగ్గుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడతాయి. లివర్ పనితీరును మెరుగుపరిచే శక్తి తేనెకు ఉంది. రోజుకు ఒక వెల్లుల్లి రెబ్బను తేనెతో కలిపి తింటే, శరీరంలోని హానికరమైన రసాయనాలు త్వరగా బయటకు పోతాయి. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం ఉందన్న కిషన్ రెడ్డి। ౫నివతినిటతిజీ ౖవశ్రీబీణబీ 5 5 చర్మ ఆరోగ్యం మెరుగుపరిచే గుణం: తేనె మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది, చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మారుస్తుంది. వెల్లుల్లి లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు




మొటిమలు, చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ మిశ్రమాన్ని చర్మంపై ప్యాక్‌లా వేసుకుంటే కూడా మంచి ఫలితాలు కనిపిస్తాయి. తేనె ప్రాణాయామం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉ ంటుంది. వెల్లుల్లి గొంతు ఇన్ఫెక్షన్, దగ్గు, గుండెపోటు సమస్యలను తగ్గిస్తుంది. గోరువెచ్చని నీటితో తేనె, వెల్లుల్లి తీసుకుంటే ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి. "మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" డయాబెటిస్ నియంత్రణ: తేనె రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. వెల్లుల్లి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రించగలదు. అయితే, తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. వెల్లుల్లి మెదడుకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, మతిమరుపును తగ్గించడానికి సహాయపడుతుంది. తేనె మెదడు నరాలను శక్తివంతం చేసి ఊహాశక్తి పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. తీసుకునే విధానం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను బాగా ముద్ద చేసి, ఒక చెంచా తేనెతో కలిపి తినాలి. దీన్ని తీసుకున్న 30 నిమిషాల తర్వాత మాత్రమే అల్పాహారం చేయాలి. మంచి ఫలితాల కోసం కనీసం 30 రోజులు కొనసాగించాలి. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.


# దోమలు కొందరినే ఎందుకు కుడతాయి? కారణాలివే?



దోమలు రెండు రకాలుగా ఉంటాయి. ఆడ దోమలు, మగ దోమలు. మగ దోమలు మనుషులను కుట్టవు. వాటికి మనుషుల రక్తంతో పనిలేదు. అవి చెట్ల కాండంలోని ద్రవాలతో సరిపెట్టుకుంటాయి. అయినా వాటి అవయవ నిర్మాణం కూడా మనుషులను కుట్టటానికి అనుకూలంగా ఉండదు. ఆడదోమలు మాత్రం మనుషులను కుడతాయి. దోమలు మనుషులను ఎక్కువగా ఎందుకు కుడతాయి అంటే దోమలు ముఖ్యంగా తమ గుడ్లను ఉత్పత్తి చేయడానికి మనుషుల రక్తంలో ఉన్న కొన్ని ప్రోటీన్ లను ఉపయోగించుకుంటాయి. అందుకే ఆడ దోమలు మనుషులను కుడతాయి. అయితే చాలామంది తమను దోమలు ఎక్కువగా కుడతాయని తెగ బాధపడుతూ ఉంటారు. అసలు దోమలు కొంతమందిని ఎందుకు ఎక్కువగా కుడతాయి అంటే. విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే ఈ కారణాలతో వీరినే దోమలు ఎక్కువ కుడతాయి దోమలు మనుషుల వద్ద కార్బన్ డై ఆక్సైడ్ ను గుర్తిస్తాయి. ఎవరైతే ఎక్కువ కార్బన్ డై ఆక్సైడ్ ను వదులుతారో వారిని దోమలు కుడతాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు అధిక జీవక్రియ రేటు కలిగిన వ్యక్తులను ఎక్కువగా దోమలు కుడతాయి. అంతేకాదు దోమలు శరీర వెచ్చదనానికి ఆకర్షితులవుతాయి. శరీర ఉష్ణోగ్రత కొంచెం ఎక్కువగా ఉన్న వ్యక్తులు దోమల వల్ల ఆకర్షించబడతారు. కాబట్టి వారిని కూడా దోమలు ఎక్కువగా కుడతాయి. వీరిని దోమలు ఎక్కువగా కుట్టటం వెనుక రీజన్స్ ఇక కొన్ని పరిశోధనలు దోమలు కొన్ని బ్లడ్ గ్రూప్స్ ఉన్న వారిని ఎక్కువగా కుడతాయని వెల్లడించాయి. ఓ పాజిటివ్ ఉన్న వారిని ఇతరుల కంటే ఎక్కువగా దోమలు ఇష్టపడి కుడతాయి. అంతేకాదు బలమైన సువాసనలు దోమలను ఆకర్షిస్తాయి. ఎక్కువగా ఘాటైన పర్ఫ్యూమ్ లు, డియోడ్రెంట్ లు ఉపయోగించే వారిని దోమలు కుడతాయి. ఎలాంటి ఘాటైన వాసన వచ్చినా దోమలు వారిని కుడతాయి. దోమలకు వీరంటే అందుకే ఇష్టం ముదురు రంగు బట్టలు వేసుకున్న వారిని, ఎక్కువగా చెమట పట్టి చెమట వాసన వచ్చే వారిని దోమలు ఎక్కువగా కుడతాయి. ఇక బీర్ ఎక్కువగా తాగే వారిని కూడా దోమలు కుడతాయి. కొంతమంది వ్యక్తులు జన్యు రీత్యా కూడా దోమలకు బాగా ఇష్టమైన వారిగా ఉంటారు. అలాంటి వారు కూడా దోమకాటుకు గురవుతారు. అంతేకాదు నీటి వనరుల సమీపంలో, తేమతో కూడిన వాతావరణం లో ఉన్న వారిని కూడా దోమలు ఎక్కువగా కుడతాయి.




# మెగా పవర్ స్టార్ కోసం ముగ్గురు క్యూలో!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఎంత బిజీ హీరో అన్నది చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం బుచ్చిబాబుతో తన 16వ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇది పూర్తయిన వెంటనే సుకుమార్ తో 17వ సినిమా మొదలు పెడతాడు. ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రిలీజ్ అవ్వడనికి ఎలా లేదన్నా? మూడేళ్లకు పైగా సమయం పడుతుంది. అయినా చరణ్ కోసం క్యూలో ఉన్న దర్శకులు చాలా మంది ఉన్నారు. చరణ్ ఐదేళ్ల తర్వాత డేట్లు ఇచ్చినా? పర్వాలేదు మేము వెయిట్ చేస్తాం అని కాచుకుని కుర్చున్నారు కొందరు. బాలీవుడ్ స్టార్ మేకర్ నికిల్ నగేష్ చరణ్ ఇమేజ్ కి తగ్గ ఓ డిఫరెంట్ స్టోరీ సిద్ధం చేసి పెట్టాడట. అది పౌరాణిక నేపథ్యంలో సాగే కథ అని సమాచారం. చరణ్ కి వినిపించాడా? లేదా? అన్నది క్లారిటీ లేదు గానీ..వింటే మాత్రం నో చెప్పకుండా ఒప్పుకుంటాడు అనే కాన్ఫిడెన్స్ తో నిఖిల్ ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే తెలుగు నుంచి 'హాయ్ నాన్న' ఫేం శౌర్యువ్ సెకెండ్ ప్లేస్ లో ఉన్నాడు.. ఆ సినిమా కమర్శియల్ గా సక్సస్ అవ్వలేదు గానీ విమర్శకుల ప్రశంసలందుకున్నాడు. ఈ నేపథ్యంలో శౌర్యువ్ కూడా చరణ్ కోసం ఓ స్టోరీ సిద్ధం చేసి పెట్టాడట. చరణ్ పాన్ ఇండిమా ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేసిన స్టోరీ అని సన్నిహితుల నుంచి తెలిసింది. అలాగే మరోవైపు ఓ ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ కూడా చరణ్ కోసం వెయిటింగ్ లో ఉన్నాడుట. తమిళ్ లో అతడు పేరున్న డైరెక్టర్ అని గతంలో చరణ్ కూడా తనతో సినిమా చేయమని రిక్వెస్ట్ చేసినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు చరణ్ కోసం తాను కూడా ఓ స్టోరీ సిద్ధం చేసి పెట్టాడట. మరి చరణ్ వీళ్ల ముగ్గురిలో ముందుగా ఎవరితో ముందుకెళ్తాడు? అన్నది తర్వాత సంగతి.

# వాలంటైన్స్ డే స్పెషల్... వీరమల్లు 'కొల్లగొట్టినాదిరో'




పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉన్నారు. అయినా మూడు ఏళ్ల క్రితం ప్రారంభించిన 'హరి హర వీరమల్లు' సినిమాను ముగించేందుకు డేట్లు ఇచ్చారు. మరో వారం రోజుల డేట్లతో సినిమా షూటింగ్ పూర్తి అవుతుందని తెలుస్తోంది. ఇటీవల సినిమా నుంచి ఒక పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. కీరవాణి సంగీత సారథ్యంలో రూపొందిన ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. అత్యధిక వ్యూస్ దక్కించుకుని సినిమాపై అంచనాలు పెంచింది. హరి హర వీరమల్లు సినిమాపై అంచనాలు పెంచే విధంగా రెండో పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నేడు వాలంటైన్స్ డే సందర్భంగా కొత్త సాంగ్ పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమాలో పవన్ కళ్యాణ్, హీరోయిన్ నిధి అగర్వాల్ మధ్య 'కొల్లగొట్టినాదిరో..' అంటూ సాగే పాటను ఫిబ్రవరి 24 మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేశారు. ఈ సినిమాకి కీరవాణి సంగీతాన్ని అందించిన నేపథ్యంలో ప్రేక్షకుల్లో ప్రతి పాటపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆస్కార్ అవార్డు సొంతం చేసుకున్న కీరవాణి నుంచి రాబోతున్న పెద్ద ఆల్బం ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా కీరవాణి ఈ సినిమాకి సంగీతాన్ని అందిస్తున్నారు అంటూ యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెబుతున్నారు. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా కీరవాణి సంగీతం ఉంటుంది. కొల్లగొట్టినాదిరో... అంటూ సాగే పాటలో పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ జంటగా కనిపించబోతున్నారు. పోస్టర్ చూస్తూ ఉంటే నిధి అగర్వాల్ చాలా అందంగా కనిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌ను అంతకు ముందు చూసిన గెటప్‌లోనే కనిపిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని మేకర్స్ పదే పదే చెబుతున్నారు. కానీ ఆ తేదీకి సినిమా రావడం కష్టం అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ తేదీన పవన్ సినిమా ఎలాగూ రాదనే ఉద్దేశంతో అదే రోజు చిన్న సినిమాలు ఒకటి రెండు రాబోతున్నాయి. తమ సినిమాల విడుదల తేదీని ప్రకటించాయి. కానీ వీరమల్లు మేకర్స్ మాత్రం విడుదల తేదీ మార్చి 28న అని మరోసారి ఈ పోస్టర్‌తో చెప్పకనే చెప్పారు.పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వెళ్లి బీజీ కావడంతో ఈ సినిమా ఆలస్యం అవుతూ వచ్చింది. సినిమా కోసం పవన్ కళ్యాణ్ డేట్లు ఇవ్వక పోవడంతో క్రిష్ దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. బ్యాలన్స్ వర్క్‌ను నిర్మాత ఎం ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పూర్తి చేశారు. పవన్ కళ్యాణ్ మొదటి సారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటించిన సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాతో పాటు పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాలోనూ నటిస్తున్నాడు. అందుకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు సైతం ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ రెండు సినిమాలను ఇదే ఏడాదిలో విడుదల చేయాలని పవన్ ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు.

# మళ్లీ మాలీవుడ్ లో కళావతి!

కీర్తి సురేష్ అలియాస్ కళావతి మాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించి టాలీవుడ్ లో ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ టూ బాలీవుడ్ కి కూడా వెళ్లింది. ప్రస్తుతం అక్కడా సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. ఒకానొక దశలో తెలుగులో అవకాశాలకు దూరమవుతోంది అనుకుంటోన్న సమయంలో సిస్టర్ రోల్స్, గెస్ట్ రోల్స్ కి సైతం సై అని మళ్లీ హీరోయిన్ గా ఫాంలోకి వచ్చింది. ఈ క్రమంలో అమ్మడు సొంత భాష మాలీవుడ్ కి మాత్రం దూరమైంది. టాలీవుడ్ లో సినిమాలు చేసినా పేర్లలల్ గా అప్పుడప్పుడు మాలీవుడ్ లోనూ సినిమాలు చేసింది కొంత కాలం. అయితే తర్వాత కాలంలో మాలీవుడ్ లో సినిమాలు తగ్గించింది. అమ్మడు అక్కడ సినిమాలు చేసి మూడేళ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా కళావతి అక్కడ కొత్త ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. రీ ఈ విషయాన్ని నటుడు ఆంటోనీ థామస్ రివీల్ చేసాడు. ప్రస్తుతం ఆంటోని కొన్ని సినిమా షూటింగ్ ల్లో బిజీగా ఉన్నానని, ఈ సినిమాల తర్వాత కీర్తి తో ఓ సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఆ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానన్నాడు. ఇప్పటికే కీర్తి సురేష్ టివినో థామస్ సరసన 'వాషీ' అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత మళ్లీ మరో సినిమా చేయలేదు. మళ్లీ ఇప్పుడు అదే హీరోతో సొంత భాషలో కంబ్యాక్ అవుతోంది. ప్రస్తుతం కీర్తి సురేష్ తమిళ్ లో ఓ చిత్రం, హిందీలో ఓ చిత్రంలో నటిస్తోంది. తెలుగులో అవకాశాలు వస్తున్నా? ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమ్మడు గ్లామర్ గేట్లు కూడా ఎత్తేసిన నేపథ్యంలో ఛాన్సులొస్తున్నాయి.






# ఫ్యాన్స్‌కి షాక్ ఇవ్వనున్న జాన్వీ..!

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఇటీవలే టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఎన్టీఆర్‌తో కలిసి నటించిన 'దేవర' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. జాన్వీ కపూర్ కెరీర్‌లో మొదటి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాలీవుడ్‌లో గత ఐదేళ్లుగా వరుసగా సినిమాలు చేస్తున్నా ఇప్పటి వరకు కమర్షియల్ సక్సెస్‌ను సొంతం చేసుకోలేక పోయింది. హిందీలో కేవలం సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌లను సైతం ఈ అమ్మడు చేసిన విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ కెరీర్ ఆరంభం నుంచి విభిన్న పాత్రలు చేసేందుకు, సొంత ఇమేజ్‌ను పొందేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే మరో వెబ్ సిరీస్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో హిందీలో వెబ్ సిరీస్‌ను చేసిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ ఈసారి కోలీవుడ్‌లో వెబ్ సిరీస్ చేయబోతుంది. శ్రీదేవి అంటే తమిళ్ ప్రేక్షకుల్లో ఇప్పటికీ చాలా అభిమానం ఉంది. అందుకే చాలా కాలంగా జాన్వీ కపూర్ కోలీవుడ్ ఎంట్రీ కోసం శ్రీదేవి అభిమానులు, తమిళ్ సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు జాన్వీ కపూర్ కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. కానీ అది ఒక వెబ్ సిరీస్‌తో కావడంతో ఫ్యాన్స్ ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కోలీవుడ్ స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా కోలీవుడ్‌లో ఈ అమ్మడు ఎంట్రీ ఇస్తే బాగుంటుంది అని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం విభిన్నమైన వెబ్ సిరీస్‌తో తమిళ్ ఆడియన్స్ ముందుకు వెళ్లబోతుంది. విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న పా రంజిత్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ వెబ్ సిరీస్ రూపొందబోతుంది. అందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అణచివేతకు గురి కాబడ్డ ఒక తెగ గురించిన కథతో పా రంజిత్ వెబ్ సిరీస్‌ను రూపొందించబోతున్నారు. అందుకోసం ఆయన స్క్రిప్ట్ రెడీ చేశారు, ముఖ్య పాత్ర కోసం జాన్వీ కపూర్‌ను సంప్రదించారని, అందుకు ఆమె ఒప్పుకుందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ వెబ్ సిరీస్‌లకు కొత్తేం కాదు. కానీ కోలీవుడ్‌లో జాన్వీ ఎంట్రీ ఒక పక్కా కమర్షియల్ సినిమాతో ఉంటే బాగుండేది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. జాన్వీ కపూర్ కోలీవుడ్‌లో మొదట నటిగా నిరూపించుకుని, ఆ తర్వాత సినిమాలతో తమిళ్ ప్రేక్షకులను అలరిస్తుందేమో చూడాలి. పా రంజిత్ సినిమా అంటే మ్యాటర్ ఉంటుంది అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. అలాంటి పా రంజిత్ వెబ్ సిరీస్‌ను చేస్తున్నాడు అంటే కచ్చితంగా మ్యాటర్ ఎక్కువగానే ఉంటుందని అంతా భావిస్తున్నారు. జాన్వీ కపూర్‌కి నటించడానికి ఎక్కువ స్కోప్ దక్కుతుంది. అందుకే వెబ్ సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వడం వల్ల తనను తాను నిరూపించుకునే అవకాశాలు ఉంటాయి. అదే సమయంలో కమర్షియల్ సినిమాతో కాకుండా ఫ్యాన్స్‌కి షాక్ ఇచ్చే విధంగా డీ గ్లామర్ లుక్‌లో వెబ్ సిరీస్‌లో కనిపించబోతుంది. ముందు ముందు అయినా జాన్వీ కోలీవుడ్‌లో రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేస్తుందేమో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**